




మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 41 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | సోమవారం 10 ఫిబ్రవరి 2025 | వెల : 2-00




# కల్తీ నెయ్యి నిందితుల అరెస్టు

- సిట్ అదుపులో 'బోలేబాబా' డైరెక్టర్లు
- వైష్ణవి డెయిరీ సీఈవో, ఏఆర్ డెయిరీ ఎండీ కూడా
- నలుగురికీ తిరుపతి రుయా ఆస్పత్రిలో వైద్య పరీక్షలు
- రిమాండ్ విధింపు.. తిరుపతి సబ్‌జైలుకు తరలింపు
- సిట్ అదుపులో 2 డెయిరీలకు చెందిన మరో
- 10 మందికిపైగా సిబ్బంది.. రేపో మాపో అరెస్టు?
- ఆయా ప్రాంతాల్లో బృందాల సోదాలు
- అనధికార అగ్రిమెంట్లు, రాజకీయ కోణంపై ఆరా

స్వర్ణసాగరం తిరుపతి

తిరుమల శ్రీవేంకటేశ్వరుడి లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో నలుగురు కీలక నిందితులను ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సిట్.. ఉత్తరాఖండ్‌లోని రూర్కీలో ఉన్న బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్(45), పోమిల్ జైన్(47).. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెనుమాకలోని వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావ్డా (47), తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజు రాజశేఖరన్(69)ను అరెస్టు చేసింది. కల్తీ జరిగిన కాలంలో విపిన్ జైన్, పోమిల్ జైన్ వైష్ణవి డెయిరీ డైరెక్టర్లుగా ఉన్నట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. నలుగురినీ ఆదివారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకుని తిరుపతి అలిపిరిలోని భూదేవి కాంప్లెక్సులో వున్న సిట్ కార్యాలయానికి తరలించారు. రాత్రి 8.20 గంటల సమయంలో రిమాండ్ రిపోర్టు సిద్ధం చేసి వైద్య పరీక్షల నిమిత్తం నలుగురినీ భారీ భద్రత నడుమ రుయా ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం రాత్రి 9.10 గంటలకు 2వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ప్రవీణ్‌కుమార్ నివాసానికి తీసుకెళ్లారు. కేసు విచారణాధికారిగా ఉన్న జిల్లా అదనపు ఎస్పీ వెంకట్రావు, ఏపీపీలు వారిని ఆయన ఎదుట ప్రవేశపెట్టారు. రిమాండ్ రిపోర్టును పరిశీలించిన న్యాయాధికారి.. నలుగురికీ జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. అనంతరం వారిని తిరుపతి సబ్ జైలుకు తరలించారు. - మిగతా3లో





## టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి

- సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతం
- తమిళనాడు ప్రధాన భూభాగంతో కలుపుతూ పంబన్ రైల్వే బ్రిడ్జి
- పాత బ్రిడ్జి స్థానంలో అత్యాధునిక టెక్నాలజీతో కొత్త బ్రిడ్జి నిర్మాణం
- త్వరలో ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

# బడ్జెట్‌పై కసరత్తు

**మినిస్టర్స్, సెక్రటరీలతో సీఎం చంద్రబాబు కీలక భేటీ**

**ఉదయం నుంచి సాయంత్రం వరకు**

- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో పాలనా అంశాలపై చర్చ
- మొదటి సెషన్‌లో ఫైళ్ల క్లియరెన్సు, వాట్సప్ గవర్నెన్స్, మిషన్ కర్మయోగి, జీఎస్డీపీలపై చర్చ
- త్వరలో ప్రవేశ పెట్టే ఏపీ బడ్జెట్, శాఖల వారీగా ప్రగతి మేనిఫెస్టో అమలు, స్వర్ణాంధ్ర 2047 పై చర్చ



స్వర్ణసాగరం విజయవాడ

ఈ నెల 11వ తేదీన సచివాలయంలో అన్ని శాఖల కార్యదర్శులు, మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనున్న ఈ సమావేశంలో పాలనా అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. రెండు సెషన్లుగా మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరగనుందని తెలియడంపై ఈ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై చర్చించనున్నారు. మొదటి సెషన్‌లో ఫైళ్ల క్లియరెన్సు, వాట్సప్ గవర్నెన్స్, మిషన్ - మిగతా3లో

## 2026 మార్చి 31 నాటికి నక్సలిజం నుంచి విముక్తి

- భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురెదురు కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతి
- ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం
- "నక్సలైట్ల నుంచి దేశానికి విముక్తి కలిగించే దిశగా బిజాపూర్‌లో భద్రతా బలగాలు భారీ సక్సెస్



## ప్రజాప్రతినిధుల కేసుల్లో రోజువారీ విచారణ!



- అమికస్ క్యూరీ హన్సారియా సిఫారసు
- అఫిడవిట్‌పై నేడు సుప్రీంకోర్టు విచారణ
- సుప్రీం చెప్పినా వాయిదాలేనని అఫిడవిట్‌లో అసంతృప్తి
- ఎంపీలు, ఎమ్మెల్యేలపై 4,732 క్రిమినల్ కేసులు పెండింగ్
- చాలా మంది నిందితులు కోర్టులకే రావడం లేదు
- వరుసగా రెండు సార్లు హాజరుకాకుంటే నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలి
- మూడేళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్న కేసుల ట్రయల్ పూర్తయ్యాకే ప్రత్యేక కోర్టులకు ఇతర కేసులు ఇవ్వాలి
- ఆ దిశగా ఆదేశాలివ్వాలని హన్సారియా వినతి
- జగన్‌తోపాటు పలువురు నేతల కేసుల విచారణ ఇక వేగవంతమయ్యే అవకాశం

# ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 31 మంది నక్సల్స్ మృతి..
- వారిలో 11 మంది మహిళలు
- ఇద్దరు జవాన్ల మృతి..
- మరో ఇద్దరు జవాన్లకు గాయాలు
- నక్సల్స్‌కు భారీ నష్టం..
- 2 నెలల్లో 81 మంది హతం



స్వర్ణసాగరం చర్ల

ఛత్తీసగఢ్ అడవుల్లో మరోమారు తుపాకీ గర్జించింది. పోలీసులు-మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో బీజాపూర్‌లోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతం నెత్తురోడింది. ఆదివారం ఉదయం నుంచి ప్రారంభమైన ఎన్‌కౌంటర్‌లో గ్రనేడ్ లాంచర్లతో మావోయిస్టుల దాడులు.. అధునాతన ఆయుధాలతో జవాన్ల ఎదురుకాల్పులతో అటవీ ప్రాంతం దద్దరిల్లిపోయింది. - మిగతా3లో



## ఏరో ఇండియా'లో 'ఏఎంసీఏ' విమానం

- ఆవిష్కరించనున్న రాజ్‌నాథ్‌సింగ్
- తమ వైమానిక శక్తి సామర్థ్యాలను ప్రదర్శించనున్న 60 దేశాలు
- ఏరో ఇండియాలో హైదరాబాద్‌కు చెందిన రక్షణ రంగ కంపనీ వెమ్ టెక్నాలజీస్

# సీఎం రేసులో ఆ ముగ్గురు...

## మహిళలు, ఎంపీల పేర్లు సైతం పరిశీలనలో

**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ అధిష్ఠానం ఎవరిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తుందనే ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీని 70 సీట్లలో 48 సీట్లు గెలిపించారు. ఆప్ కేవలం 22 సీట్లకే పరిమితమైంది.



**సీఎం రేసులో ముగ్గురు**

కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీ కేంద్ర నాయకత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో సీఎం రేసులో ముగ్గురు నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురిలో పర్వేష్ వర్మ ముందున్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేష్ వర్మ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అరవింద్ కేజ్రీవాల్‌పై గెలిచారు. పార్టీ సీనియర్ నేతలందరితోనూ ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయని, హిందుత్వ వాదాన్ని బలంగా వినిపిస్తుంటారని ఆయనకు పేరుంది. అయితే, బీజేపీ ఢిల్లీ విభాగం సీనియర్ నేతలు పలువురు కూడా ఈసారి ఎన్నికల్లో గెలుపొందారు. దీంతో మరికొందరు కూడా సీఎం పదవిని ఆశిస్తున్నారు.

**ఆశిష్ సూద్, పవన్ శర్మ**

సీనియర్ నేతలు ఆశిష్ సూద్, పవన్ శర్మ కూడా సీఎం రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. ఆశిష్ సూద్ బీజేపీ రాష్ట్ర విభాగం మాజీ సెక్రటరీ జనరల్ (ఆర్గనైజేషన్)గా పనిచేశారు. జనక్‌పురి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన 68,986 ఓట్ల ఆధిక్యంతో ఈ ఎన్నికల్లో గెలుపొందారు. బీజేపీ హయాంలో సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాల్లో గట్టి అనుభవం సాధించారని చెబుతున్నారు. గోవాకు బీజేపీ ఇన్‌చార్జిగా, జమ్మూ కశ్మీర్ యూనిట్ కో-ఇన్‌చార్జిగా ఆయన ఉన్నారు. కాగా, ఉత్తమ్ నగర్ నియోజకవర్గం నుంచి పవన్ శర్మ పోటీ చేసి 1,03,613 ఓట్ల ఆధిక్యంతో భారీ విజయం సాధించారు. బీజేపీ అసోం కో-ఇన్‌చార్జిగా ఆయన ఉన్నారు. సీఎం రేసులో శర్మ కూడా ఉన్నట్టు పార్టీ నేతలు తెలిపారు.

**ఇతర నేతల్లో...**

కాగా సీఎం పదవిని చేపట్టేందుకు అవకాశం ఉన్న సీనియర్ నేతల్లో ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షులు విజేంద్ర గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్ ఉన్నారు. రోహిణి నియోజకవర్గం నుంచి విజేంద్ర గుప్తా 37,000 ఓట్లతో హ్యాట్రిక్ గెలుపుసాధించారు. గత ఢిల్లీ అసెంబ్లీలో విపక్ష నేతగా పనిచేశారు. సతీష్ ఉపాధ్యాయ్ న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్‌డీఎంసీ) వైస్‌చైర్మన్‌గా ఉన్నారు. ఆయన మాలవీయ నగర్ నియోజకవర్గం నుంచి 39,000 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. ఆర్ఎస్ఎస్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. పార్టీ మధ్యప్రదేశ్ యూనిట్ కో-ఇన్‌చార్జిగా కూడా ఉపాధ్యాయ్ ఉన్నారు.

**మహిళా అభ్యర్థులు**

మహిళా అభ్యర్థులకు ముఖ్యమంత్రిగా బీజేపీ అధిష్ఠానం ప్రాధాన్యత ఇచ్చినట్లయితే పలువురు పరిశీలనకు వచ్చే అవకాశాలున్నట్టు చెబుతున్నారు. వీరిలో షిఖా రాయ్ ఒకరు. ఆప్ కీలక నేత సౌరభ్ భరద్వాజ్‌పై గ్రేటర్ కైలాస్ నియోజకవర్గం నుంచి 3,188 ఓట్ల ఆధిక్యంతో ఆయన గెలిచారు. రేఖా గుప్తా పేరు కూడా ప్రచారంలో ఉంది. షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఆప్ అభ్యర్థి బందన కుమారిపై 29,000 ఓట్ల ఆధిక్యంతో రేఖా గుప్తా గెలుపొందారు.

**ఎంపీలకు అవకాశమిస్తే..**

కాగా, ఎమ్మెల్యేలు కాకుండా ఇతరుల వైపు బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపితే సీఎం పదవికి కొందరు ఎంపీల పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వీరిలో ఈస్ట్ ఢిల్లీ ఎంపీ, కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా, నార్త్ ఈస్ట్ ఢిల్లీ ఎంపీ, పూర్వాంచల్ నేత మనోజ్ తివారి పేరు పరిశీలించవచ్చు.

# టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి

తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించేలా నిర్మించిన టెక్నికల్ అద్భుతంగా న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జిని అభివర్ణించవచ్చు. త్వరలోనే ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యాధునిక వారధిని ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక టెక్నాలజీని ఈ బ్రిడ్జి నిర్మాణంలో వినియోగించారు.



**వివరాలు...**

2019లో న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. నాలుగున్నరేళ్లలో నిర్మాణం పూర్తయింది.

పాత పంబన్ బ్రిడ్జి కాలం చెల్లిపోవడంతో కొత్తది నిర్మించారు.

బ్రిడ్జి సముద్రంలో ఉండడం, కొరోజన్ అధిక స్థాయిలో ఉండడం, గాలి వేగం ఎక్కువగా ఉండడంవంటి సమస్యలు తట్టుకునేలా న్యూ పంబన్ బ్రిడ్జి నిర్మాణంలో హై స్ట్రెంగ్త్ మెటీరియల్, పెయింట్స్ వినియోగించారు.

పాత పంబన్ బ్రిడ్జిపై కేవలం డీజిల్ ఇంజిన్లతో కూడిన రైళ్లు మాత్రమే వెళ్లే వీలుండేది. దాంతో కాలుష్యంతో పాటు, అధిక వ్యయం అయ్యేది.

కొత్త పంబన్ బ్రిడ్జిని ఎలక్ట్రిక్ ఇంజిన్లతో కూడిన రైళ్లు వెళ్లేలా తీర్చిదిద్దారు.

ఈ బ్రిడ్జిని లండన్ లోని టవర్ బ్రిడ్జి నమూనాను అనుసరించి నిర్మించారు. కొన్ని స్పానిష్ డిజైన్లను కూడా పరిశీలించారు.

ఈ బ్రిడ్జి ప్రధాన ప్రత్యేకత ఏంటంటే... ఇది సముద్రంపై నిర్మించిన వంతెన. కాబట్టి... సముద్రంలో షిప్ లు వచ్చినప్పుడు ఇది పైకి వెళుతుంది. దాని కింద నుంచి షిప్ లు వెళ్లిపోతాయి.

గతంలో ఉన్న పాత బ్రిడ్జి స్ప్లిట్ విధానంలో ఉండేది. ఏవైనా నౌకలు వచ్చినప్పుడు బ్రిడ్జిని మాన్యువల్ గా ఆపరేట్ చేసేవారు. బ్రిడ్జి రెండుగా విడిపోగానే, ఆ గ్యాప్ లోంచి నౌకలు వెళ్లిపోయేవి. దాంతో 45 నిమిషాల సమయం పట్టేది. ఇప్పుడు కొత్త బ్రిడ్జి నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించారు. ఏదైనా నౌక వచ్చినప్పుడు ఈ బ్రిడ్జి కేవలం ఐదున్నర నిమిషాల్లో పైకి లేస్తుంది. దాని కింద నుంచి ఎలాంటి అంతరాయాలు లేకుండా నౌకలు ప్రయాణిస్తాయి.

పాత బ్రిడ్జిపై రైళ్లు 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగం ప్రయాణించేందుకు వీలయ్యేది కాదు. కానీ కొత్త బ్రిడ్జిని అధికవేగంతో రైళ్లు ప్రయాణించేందుకు అనువుగా నిర్మించారు.

పాత పంబన్ బ్రిడ్జి ఉన్నప్పుడు 18 రైళ్లు నడిచేవి. కొత్త బ్రిడ్జి నిర్మించిన నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా ఎక్కువ రైళ్లు నడిచే అవకాశం ఉంది.

# ఢిల్లీ సీఎం అభ్యర్థి ఫిక్స్..

## అధిష్టానం చూపు అతడి వైపే

**న్యూఢిల్లీ :** న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఏకపక్షంగా ఓటరు పట్టం కట్టాడు. దీంతో దేశ రాజధానిలో దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అయితే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేందుకు ఆ పార్టీ అగ్రనేతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. అంతేకాకుండా.. ఈ కార్యక్రమానికి దేశంలోని ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను సైతం ఆహ్వానించాలని భావిస్తున్నారు. ఇదే అంశంపై ఇప్పటికే శనివారం సాయంత్రం ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోపాటు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమైన సంగతి తెలిసిందే. ఇక న్యూఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచిదేవా.. అసెంబ్లీకి ఎన్నికైన 48 మంది ఎమ్మెల్యేలతో ఆదివారం సాయంత్రం సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై వారితో ఆయన చర్చించనున్నారు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు సాయంత్రం సమావేశం కానున్నారు. ఇంకోవైపు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రధాని మోదీ యూఎస్ పర్యటన అనంతరం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాజీ సీఎం సాహెబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మను ఎంపిక చేసే అవకాశముందని ఓ చర్చ అయితే జరుగుతోంది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మ.. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై గెలుపొందారు. అదీకాక.. 2014,2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నుంచి పర్వేష్ వర్మ ఎంపీగా గెలుపొందారు. కానీ గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు బీజేపీ అగ్రనాయకత్వం టికెట్ కేటాయించలేదన్న సంగతి అందరికి తెలిసిందే. పార్టీ విజయం సాధించిన అనంతరం పర్వేష్ వర్మ విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎవరనేది పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాల బలమైన నాయకత్వంలో.. ఢిల్లీలో నిజమైన మార్పు తీసుకురావడానికి తాము అవిశ్రాంతంగా కృషి చేస్తామని ప్రకటించారు. నిజాయితీ, పాదర్శకత, అభివృద్ధి కోసం ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ సైతం స్పందించారు. ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశానికి ముఖ ద్వారమైన ఢిల్లీలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ప్రజలకు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.



### ఏరో ఇండియా'లో 'ఏఎంసీఏ' విమానం..




**బెంగళూరు :** ప్రతిష్టాత్మకమైన ఏరో ఇండియా 2025 ఎగ్జిబిషన్ బెంగళూరులో సోమవారం(ఫిబ్రవరి10) నుంచి 14 దాకా జరగనుంది. రక్షణశాఖ,హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్,డీఆర్డీవో సంయుక్తంగా ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నాయి. 60 దేశాలు తమ వైమానిక శక్తి సామర్థ్యాలను ప్రదర్శించనున్నాయి. ఏరో ఇండియాలో హైదరాబాద్‌కు చెందిన రక్షణ రంగ కంపనీ వెమ్ టెక్నాలజీస్ పాల్గొంటోంది. వెమ్ టెక్నాలజీస్ సాంకేతిక భాగస్వామ్యంలో రూపొందిన అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్(ఏఎంసీఏ) విమానాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫిబ్రవరి 10న ఆవిష్కరించనున్నారు. ఏఎంసీఏ విమానంలో కీలక భాగాలను తయారు చేయడమే కాకుండా పూర్తి విమానాన్ని అసెంబుల్ చేసింది కూడా వెమ్ టెక్నాలజీసే కావడం గమనార్హం. అంతకుముందు ఏరో ఇండియా షోను కూడా మంత్రి ప్రారంభించనున్నారు. యుద్ధ విమానాల ఫ్యుసిలేజ్‌లు, జనరేటర్ల తయారీలో వెమ్ టెక్నాలజీస్ పేరు గాంచింది.రక్షణ రంగ విమానాలు, హెలికాప్టర్లకు అవసరమైన ఆన్ బోర్డ్ సిస్టమ్‌లను కూడా వెమ్ తయారు చేస్తోంది.

### 2026 మార్చి 31 నాటికి నక్సలిజం నుంచి విముక్తి




**న్యూఢిల్లీ:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురెదురు కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు ఆదివారంనాడు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్‌కౌంటర్‌గా దీనిని చెబుతున్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను భద్రతా బలగాల భారీ సక్సెస్‌గా కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా సామాజిక మాధ్యమంలో అభినందించారు. "నక్సలైట్ల నుంచి దేశానికి విముక్తి కలిగించే దిశగా బిజాపూర్‌లో భద్రతా బలగాలు భారీ సక్సెస్ సాధించారు. ఈ ఆపరేషన్‌లో 31 మంది నక్సల్స్‌ను బలగాలు మట్టుబెట్టాయి. భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు" అని అమిత్‌షా పేర్కొన్నారు. నక్సలిజం అంతానికి చేపట్టిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు సాహస జవాన్లు ప్రాణాలు కోల్పోయారనీ, దేశం కోశం ప్రాణాలర్పించిన ఈ త్యాగధనులను దేశం మరువదని చెప్పారు. జవాన్ల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నక్సలిజం కారణంగా ఒక్క పౌరుడు కూడా ప్రాణాలు కోల్పోరాదని అన్నారు. బస్తర్ పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఆదివారం ఉదయం బిజాపూర్ అడవుల్లో ఎన్‌కౌంటర్ మొదలైంది. 31 మంది నక్సల్స్‌ను మట్టుబెట్టినట్టు బస్తర్ ఐజీ పి.సుందరరాజ్ తెలిపారు. ఒక జిల్లా రిజర్వ్ గార్డు, టాస్క్ ఫోర్స్‌కు చెందిన మరో జవాను మృతి చెందారని, మరో ఇద్దరు గాయపడ్డారని చెప్పారు. మృతిచెందిన నక్సల్స్‌ను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కాగా, 31 మంది నక్సల్‌ను జవాన్లు మట్టుబెట్టినట్టు ఛత్తీస్‌గఢ్ సీఎం అరుణ్ సావో ధ్రువీకరించారు. సాహజ జవాన్లకు అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు జవాన్లకు నివాళులర్పిస్తున్నామని అన్నారు. 2026 నాటికి నక్సల్ విముక్తి భారతానికి మోదీ, అమిత్‌షా చేస్తున్న కృషిలో ఇదొక ముందడుగని చెప్పారు.

### మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా



**ఇంఫాల్ :** ఈశాన్య రాష్ట్రాల్లో రత్నాల భూమిగా, సిట్జర్లాండ్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన మణిపూర్? రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మణిపూర్ సీఎం ఎన్ బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు బీరెన్ సింగ్ సమర్పించారు. మణిపూర్ అల్లల్లు. రెండు జాతుల మధ్య రేగిన వైరం. ఎంతటి హింసకు దారి తీసిందో అంతా చూశాం. ఇప్పటికీ ఇదే విషయంలో మణిపూర్ రగులుతూనే ఉంది. ఈ హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా చేసింది. అయితే, ఈ అల్లర్ల వెనుక సీఎం బీరేన్ సింగ్ ఉన్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ తరుణంలో ఇటీవల బీరేన్ సింగ్.. హెూంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. భేటీ అనంతరం, కొద్ది సేపటి క్రితం బీరేన్ సింగ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనా చేశారు.

### ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ భేటీ

**డిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సమావేశమయ్యారు. దీనికి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషి సహా గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆప్ ఓటమికి సంబంధించిన కారణాలపై ్షసుదీర్ఘంగా విశ్లేషించారు. ్షపార్టీ భవిష్యత్ కార్యాచరణపై కూడా పార్టీ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ చర్చించారు. అయితే ప్రతిపక్ష నేతగా ఎవరు అనే అంశంపై ఎటువంటి చర్చ జరగలేదని భేటీ తర్వాత మీడియాకు స్పష్టం చేశారు అతిషి.

ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారు.. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగలేదని అతిషి విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎక్కడ చూసినా అవినీతే కనిపించిందని ఆమె మండిపడ్డారు. బహిరంగంగా ఓటర్లకు డబ్బులు పంచడమే కాకుండా , మద్యాన్ని కూడా ఏరులై పారించారన్నారు. దీనికి ఢిల్లీ పోలీసులే సాక్ష్యమన్నారు అతిషి. పోలీసుల సాక్షిగానే బీజేపీ అక్రమాలకు పాల్పడిందన్నారు. ఇందులో పోలీసులదే ప్రధాన పాత్ర అయితే ఇంకెవరికి చెప్పుకుంటామని మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తప్పు చేసిన వాళ్లు పోలీసులే అయితే ఇక జైల్లో ఎవరిని పెడతారన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారని ఆమె దుయ్యబట్టారు. కాగా, నిన్న(శనివారం) వెలువరించిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 48 సీట్లతో అధికారాన్ని కైవసం ్షచేసుకుంటే, ఆప్ 22 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది.

# కల్తీ నెయ్యి నిందితుల అరెస్టు

-మొదటిపేజీ తరువాయి

**ఇదీ జరిగింది..**

వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కలిపే నెయ్యిలో అపవిత్ర పదార్థాలు కలిసినట్లు రిపోర్టుల్లో బట్టబయలు కావడం.. టీటీడీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ మురళీకృష్ణ గత ఏడాది సెప్టెంబరు 25న చేసిన ఫిర్యాదుతో తిరుపతి ఈస్ట్ పోలీసు స్టేషన్లో ఎఫ్ఐఆర్ (470/2024) నమోదు చేయడం.. అనంతరం కూటమి ప్రభుత్వం గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణకు ఆదేశించడం.. కలియుగ దైవంగా భాసిల్లే శ్రీవేంకటేశ్వరుడి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందన్న వార్తలు దేశవిదేశాల్లో ఆందోళనకు దారి తీయడం.. ఈ అంశం వివాదాస్పదమవడంతో సుప్రీంకోర్టు గత అక్టోబరు 4న సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో సిట్‌ను ఏర్పాటు చేయడం తెలిసిందే. ఇందులో ఇద్దరు సీబీఐ అధికారులు.. హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ సురేశ్ ప్రభు, విశాఖపట్నం సీబీఐ ఎస్పీ మురళి, ఏపీ పోలీసు శాఖ నుంచి ఐజీ త్రిపాఠి, డీఐజీ గోపీనాథ్ జెట్టి, భారత ఆహార భద్రత–ప్రమాణాల అథారిటీ (ఎఫ్ఎసఎసఏఐ) నుంచి డాక్టర్ సత్యేన్‌కుమార్ పాండా సభ్యులు. నవంబరు 24న సిట్ దిగువ స్థాయి అధికారులు తిరుపతిలో దర్యాప్తు ప్రారంభించారు. డిసెంబరు 13న సిట్ కీలక సభ్యులు రావడంతో విచారణ వేగం పుంజుకుంది. ఇన్ని రోజులూ దర్యాప్తులో భాగంగా సేకరించిన రికార్డులు, సీసీ ఫుటేజీలు, ట్యాంకర్ల లాగ్ బుక్కులు, ట్రిప్ షీట్లు, ట్యాంకర్ల డ్రైవర్లు ఇచ్చిన సమాచారం, డెయిరీల సిబ్బంది నుంచి సేకరించిన వివరాలను సిట్ **బృందం లోతుగా విశ్లేషించింది.**

టీటీడీకి నెయ్యి సరఫరా చేసే కాంట్రాక్టు పొందిన ఏఆర్ డెయిరీ తను నేరుగా నెయ్యి సరఫరా చేయకుండా వైష్ణవి డెయిరీ ద్వారా నెయ్యి సరఫరా చేసినట్లు సిట్ బృందం నిర్ధారించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేసు దర్యాప్తు అధికారి వెంకట్రావు తన సిబ్బందితో కలసి గత నాలుగు రోజులుగా ఏఆర్, వైష్ణవి డెయిరీలకు వెళ్లి యాజమాన్యాలను ప్రశ్నించారు. ఆదివారం మధ్యాహ్నం వారిని అదుపులోకి తీసుకుని తిరుపతికి తరలించారు. కాగా.. ఆయా డెయిరీలకు చెందిన మరో పది మంది సిబ్బంది ప్రస్తుతం సిట్ అదుపులో ఉన్నారు. వారిలో మేనేజర్ స్థాయి అధికారుల నుంచి.. ల్యాబ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్లు కూడా ఉన్నట్లు తెలిసింది. వారిని సోమ లేదా మంగళవారం అరెస్టు చూపించే అవకాశం ఉంది. ఇంకోవైపు.. ఏఆర్, బోలేబాబా, వైష్ణవి డెయిరీల కార్యాలయాలతోపాటు సంబంధిత వ్యక్తుల ఇళ్లలో సిట్ బృందాలు సోదాలు సాగిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరున్నారు.. తక్కువ ధరకు నెయ్యి సరఫరాకు అంగీకరించడం వెనుక మతలబేంటి.. కల్తీ చేసేందుకు టీటీడీ అధికారులెవరైనా సహకరించారా.. ఏ ధైర్యంతో ఇలా చేశారు.. ఎవరు అనుమతించారు.. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాల సేకరణలో సిట్ ప్రస్తుతం నిమగ్నమైంది. రాజకీయపరమైన వ్యవహారాలు, అనధికారిక అగ్రిమెంట్లు ఏమైనా ఉన్నాయా అనే కోణంలోనూ కూపీ లాగుతోంది. ఆయా డెయిరీలకు అవకాశమిచ్చిన లేదా తెర వెనుక ఉండి కథ నడిపించిన కీలక వ్యక్తి ఎవరన్నది తేలాల్సి ఉందని అంటున్నారు.

**ఇంతకూ ఏ–1 ఎవరు?**

ఈ కేసులో మొదటి నిందితుడు ఎవరన్నది అంతుబట్టడం లేదు. రిమాండ్ రిపోర్టులో రాజు రాజశేఖరన్‌ను ఏ–2గా, పోమిల్‌జైన్‌ను ఏ–3గా, విపిన్ జైన్‌ను ఏ–4గా, అపూర్వ చావ్దాను ఏ–5గా పేర్కొన్నా.. ప్రథమ నిందితుడి పేరును ప్రస్తావించలేదు. టీటీడీలో గతంలో పనిచేసిన కీలక అధికారుల్లో ఒకరు గానీ లేదా టీటీడీ బోర్డులో పనిచేసిన కీలక వ్యక్తి గానీ కావచ్చని తెలుస్తోంది.

## జీఎస్టీలో కనిపించని వెలుగులు

-మొదటిపేజీ తరువాయి

అదే మన పొరుగు రాష్ట్రం తమిళనాడు అయితే ఏకంగా 20 శాతం వృద్ధితో జీఎస్టీ ఆదాయం రూ.9,606 కోట్ల నుంచి రూ.11,496 కోట్లకు చేరింది. తెలంగాణ 10 శాతం, కర్ణాటక 8 శాతం, కేరళ 8 శాతం, ఒడిషా 7 శాతం చొప్పున వృద్ధి రేటు నమోదు చేస్తే పెద్ద రాష్ట్రాల్లో ఒక్క ఆంధ్రప్రదేశ్ ఆదాయం మాత్రమే స్థిరంగా ఉంది. ఇదే సమయంలో దేశ వ్యాప్తంగా జీఎస్టీ ఆదాయం 10.04 శాతం పెరిగింది.

**జనవరిలో ముఖ్య రాష్ట్రాల జీఎస్టీ పెరుగుదల**

ఏప్రిల్%–%జనవరి అదే తీరు

ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జనవరి వరకు పది నెలల కాలంలో రాష్ట్ర జీఎస్టీ ఆదాయం నేల చూపులు చూస్తోంది. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు జీఎస్టీ ఆదాయంలో వృద్ధి రేటును నమోదు చేస్తుంటే ఒక్క ఏపీలో మాత్రమే వృద్ధి నమోదు అంతంత మాత్రంగా ఉంది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్%–%జనవరి మధ్య కాలంలో రాష్ట్ర జీఎస్టీ ఆదాయం కేవలం 1.2 శాతం వృద్ధితో రూ.36,975 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇదే సమయంలో వెనుకబడిన బీహార్ రాష్ట్ర జీఎస్టీ ఆదాయం 9.9 శాతం పెరిగి రూ.15,965 కోట్లకు చేరింది. దే సమయంలో కర్ణాటక 10.5 శాతం, తమిళనాడు 8, తెలంగాణ 6 శాతం వృద్ధితో దేశ వ్యాప్తంగా 10.1 శాతం వృద్ధి నమోదయ్యింది. జీఎస్టీ వచ్చినప్పటి నుంచి దేశ సగటు వృద్ధి రేటు కంటే ఏపీ వృద్ధిరేటు అధికంగా ఉంటూ వచ్చేదని, కానీ తొలిసారిగా ఈ ఏడాది దానికి భిన్నంగా తిరోగమన దిశలో పయనిస్తోందని అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. గత ఐదేళ్లు కొనసాగిన సంక్షేమ పథకాలను చంద్రబాబు ప్రభుత్వం అటకెక్కించడం, కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం తప్ప అభివృద్ధిపై దృష్టి సారించక పోవడంతో ప్రజల కొనుగోలు శక్తి పూర్తిగా పడిపోయింది. అందువల్లే పండుగల నెలలైనప్పటికీ నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో జీఎస్టీ ఆదాయం క్షీణించిందని అధికారులు పేర్కొంటున్నారు. సంపద సృష్టించి పేదలకు పంచుతానని, అందరినీ లక్షాధికారులను చేస్తానని ఎన్నికల ముందుచెప్పిన సీఎం చంద్రబాబుకు వాస్తవం బోధ పడుతున్నట్లు తెలుస్తోంది. అందువల్లే 'సంపద సృష్టించే సలహా ఉంటే నా చెవిలో చెప్పు తమ్ముడూ' అనే పరిస్థితికి దిగజారిపోయాడని, సంపద సృష్టించిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేస్తానంటూ కొత్త రాగం తీస్తున్నాడంటూ రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్ర ఆర్థిక కార్యకలాపాలు నిలిచి పోయాయని, చివరికి ఉద్యోగుల జీతాల కోసం మంగళవారం రిజర్వ్ బ్యాంకు అప్పు కోసం ఎదురు చూసే పరిస్థితికి తీసుకొచ్చారంటూ విమర్శిస్తున్నారు.

# చత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

-మొదటిపేజీ తరువాయి

ఆదివారం రాత్రి కడపటి వార్తలందేసరికి.. 31 మంది మావోయిస్టుల మృతదేహాలు.. పెద్ద సంఖ్యలో ఏకే–47, ఇతర తుపాకులు లభ్యమయ్యాయి. 15 మృతదేహాల వద్ద ఏకే–47, ఆటోమేటెడ్ గన్స్ లభించడంతో.. వారంతా తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ రాష్ట్రాలకు చెందిన డివిజనల్, స్టేట్, సెంట్రల్ కమిటీకి చెందిన నేతలు/సభ్యులు అయ్యి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులను ఇంకా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మావోయిస్టుల కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బస్తర్ ఐజీ సుందర్‌దాస్ కథనం ప్రకారం.. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మూడు రాష్ట్రాల మావోయిస్టులు సమావేశమైనట్లు ఉప్పందుకున్న డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు.. ఆదివారం తెల్లవారుజాము నుంచి కూంబింగ్ ప్రారంభించాయి. 650 మంది కూంబింగ్‌లో పాల్గొనగా.. ఉదయం 8 గంటలకు మావోయిస్టులు తారస పడ్డారు. దీంతో.. రెండు వైపులా కాల్పులు మొదల య్యాయి. ఆదివారం మధ్యాహ్నానికి 12 మంది నక్సల్స్ మృతిచెందగా.. సాయంత్రానికి ఆ సంఖ్య 31కి చేరింది. వారిలో 11 మంది మహిళలు. కాగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల కాల్పుల్లో నలుగురు జవాన్లు–డీఆర్జీ హెడ్‌కానిస్టేబుల్ నరేశ్‌ధ్రువ, ఎస్టీఎఫ్ కానిస్టేబుళ్లు వసిత్ రౌతే, గులాబ్ మాండవి, డీఆర్జీ కానిస్టేబుల్ జగ్గు కల్మ తీవ్రంగా గాయపడ్డారు. వారిని హెలికాప్టర్‌లో రాయ్‌పూర్ ఆస్పత్రికి తరలించగా.. నరేశ్‌ధ్రువ, వసిత్ రౌతే చికిత్స పొందుతూ మృతిచెందారు. మిగతా ఇద్దరు జవాన్లకు మెరుగైన చికిత్స అందిస్తున్నామని ఐజీ సుందర్‌రాజ్



తెలిపారు.

**ఒకేచోట.. 3 రాష్ట్రాల నక్సల్స్**

గడిచిన ఏడాది కాలంగా వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టుల తరఫున భారీ నష్టం వాటిల్లింది. దీంతో.. ఉన్న క్యాడర్‌ను కాపాడుకుంటూ.. పునర్నిర్మాణంపై తెలంగాణ, మహారాష్ట్ర(గడ్చిరోలి కమిటీ), ఛత్తీసగఢ్(నేషనల్ పార్క్ కమిటీ, మద్దేడు కమిటీ)కు చెందిన మావోయిస్టులు నేషనల్ పార్క్‌లో సమావేశమైనట్లు పోలీసులకు సమాచారం అందింది. ఛత్తీసగఢ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. వీరు కీలక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. రాష్ట్రంలో పలు పంచాయతీలతో పాటు.. రాజధాని నగరం రాయ్‌పూర్ మునిసిపల్ ఎన్నికలు జరగనున్నాయి. దాంతో పోలీసులు శనివారం అర్ధరాత్రి నుంచి వ్యూహాత్మకంగా నక్సల్స్‌ను చుట్టుముట్టేందుకు ప్రణాళిక రూపొందించారు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 650 మంది జవాన్లతో నాలుగు వైపుల నుంచి కూంబింగ్ ప్రారంభించారు. ఉదయం 8 గంటల సమయంలో నక్సల్స్ తారసపడడంతో.. ఇరువైపులా హోరాహోరీ కాల్పులు జరిగాయి. కాగా.. ఈ ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పెచ్చర్లకు చెందిన అడెల్లు అలియాస్ భాస్కర్, మందమర్రికి చెందిన ప్రశాశ్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, గతేడాది నుంచి మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బలు తగులుతున్నాయి. 2024లో 219 మంది నక్సల్స్ చనిపోగా.. వెయ్యి మంది వరకు లొంగిపోయారు. ఈ ఏడాది కూడా నేషనల్ పార్క్ ఎన్‌కౌంటర్‌తో కలిపి.. గడిచిన 40 రోజుల్లో మొత్తం 81 మంది నక్సలైట్లు మృతిచెందారు. గరియాబంద్‌లో 16, గంగలూరులో 8, పూజారి కాంకేర్‌లో 12 మంది నక్సల్స్ హతమయ్యారు.

**2026కల్లా నక్సలిజం అంతం: షా**

దేశంలో నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోమంత్రి అమిత్‌షా పునరుద్ఘాటించారు. బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పోవడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి తర్వాత.. దేశంలో నక్సలిజం వల్ల ఏ ఒక్క పౌరుడి ప్రాణాలు కూడా పోకూడదని ఆకాంక్షించారు

## స్వయం పరిపాలనకు ఆ గ్రామమే నిదర్శనం

**పశ్చిమ గోదావరి**

వైసీపీ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. కేంద్రం విడుదల చేసిన నిధులను పంచాయతీలకు కేటాయించకుండా అప్పటి జగన్ మోహన్ రెడ్డి సర్కార్ దారి మళ్లించిందని ఆయన మండిపడ్డారు. గ్రామస్థాయి సమస్యలను స్థానిక సంస్థలే పరిష్కరించుకోవడం స్థానిక స్వయం పరిపాలనకు నిదర్శమని పవన్ చెప్పుకొచ్చారు. కానీ గత ఐదేళ్ల కాలంలోపంచాయతీ నిధులను దుర్వినియోగం చేయడం ద్వారా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆయన మండిపడ్డారు. దీని వల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని పవన్ ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని చెప్పుకొచ్చారు. అందులో భాగంగానే గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ, నిర్ణయాధికారం కల్పించిందని చెప్పుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. 15వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీలకు నిధులు విడుదల చేసిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటూ పశ్చిమ గోదావరి జిల్లా విస్సా కోడేరు గ్రామం ఇప్పుడు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలైన రూ.10 లక్షలతో తాగునీటి సమస్యకు గ్రామ పంచాయతీనే పరిష్కారం చూపిందని పవన్ తెలిపారు. ఆర్థిక సంఘం నిధులతో రెండు ఫిల్టర్ బెడ్లు, నిరుపయోగంగా ఉన్న నీటిశుద్ధి కేంద్రాన్ని గ్రామస్థులే మరమ్మతు చేసుకున్నారని, అలాగే నూతన పైప్ లైన్లు వేయడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కారం చూపుకున్నారని ప్రశంసించారు. గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసిన విస్సా కోడేరు పంచాయతీని, గ్రామ ప్రజలందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పవన్ చెప్పారు. అలాగే ఈ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ రాజ్, నీటి సరఫరా శాఖ అధికారులకు ప్రత్యేక అభినందనలు చెబుతున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలియజేశారు.

# ప్రజాప్రతినిధుల కేసుల్లో రోజువారీ విచారణ!

**న్యూఢిల్లీ**

ప్రస్తుత, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై దాఖలైన కేసుల్లో పురోగతే లేదు.. వారి కేసులను ప్రత్యేక కోర్టులు ఉదారంగా వాయిదా వేసేస్తున్నాయి.. సాక్షులను నిర్దిష్ట తేదీల్లో న్యాయస్థానాల్లో హాజరుపరచడంలో దర్యాప్తు సంస్థలు విఫలమవుతున్నాయి.. దర్యాప్తు, ట్రయల్ విషయాల్లో ప్రజాప్రతినిధుల ప్రభావం అధికంగా ఉన్నట్లు కనిపిస్తోంది' అని సీనియర్ న్యాయవాది, అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సుప్రీంకోర్టుకు నివేదించారు. కేసుల సత్వర విచారణకు సుప్రీంకోర్టు ఆదేశాలిచ్చినా పదే పదే వాయిదాలు పడుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో కేసుల సత్వర పరిష్కారానికి తాజాగా మార్గదర్శకాలివ్వాలని ఆయన అభ్యర్థించారు. పలువురు ప్రజాప్రతినిధులు కోర్టుల్లో విచారణకు రావడమే లేదని.. వరుసగా రెండుసార్లు హాజరు కాని వారి అరెస్టుకు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీచేయాలని తన తాజా అఫిడవిట్‌లో కోరారు. మూడేళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్నఎంపీలు, ఎమ్మెల్యేల కేసులను ప్రత్యేక కోర్టులు రోజువారీ విచారించేలా ఆదేశాలివ్వాలని, ఆ కేసుల ట్రయల్ పూర్తయ్యేదాకా ఆ కోర్టులకు ఇతర రెగ్యులర్ కేసుల బాధ్యతలు అప్పగించకుండా చూడాలని సూచించారు.

క్రిమినల్ కేసుల్లో దోషులుగా నిరూపణ అయిన ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో పోటీచేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలుచేసిన పిటిషన్‌పై కోర్టుకు సహాయకారి(అమికస్ క్యూరీ)గా హన్సారియాను సుప్రీంకోర్టు నియమించింది. ఆయా కేసుల్లో పురోగతిపై ఆయన రెండ్రోజుల కింద 21వ అఫిడవిట్‌ను దాఖలుచేశారు.

జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఈ అంశంపై విచారణ జరపనుంది. దేశవ్యాప్తంగా ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులపై 4,732క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని హన్సారియా పేర్కొన్నారు. ఇందులో 892 కేసులు ఒక్క 2024లోనే నమోదయ్యాయని తెలిపారు. ప్రజాస్వామిక సంస్కరణల సంఘం(ఏడీఆర్) రిపోర్టును ప్రస్తావిస్తూ.. ప్రస్తుత లోక్‌సభలోని 543 మంది ఎంపీల్లో 170 మందిపై ఐదేళ్లు, అంతకుమించి శిక్షపడే అవకాశమున్న తీవ్ర నేరాభియోగాలు నమోదైనట్లు చెప్పారు. మాజీ సీఎం జగన్ సహా పలువురు ప్రజాప్రతినిధులపై టీ–హైకోర్టులో 319 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 2023 నవంబరు 24నుంచి ప్రజాప్రతినిధులపై దాఖలు చేసిన కేసులకు సంబంధించి నాంపల్లి సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని.. అప్పటి నుంచి వాటిపై ఏ తీర్పూ వెలువరించలేదని హైకోర్టు గత జూన్ 4న పేర్కొందని హన్సారియా తెలిపారు. సుప్రీంకోర్టు విచారణ నేపథ్యంలో జగన్ సహా ప్రజాప్రతినిధుల కేసుల విచారణ వేగవంతమయ్యే అవకాశముందని న్యాయవాద వర్గాలు చెబుతున్నాయి.

**హన్సారియా అఫిడవిట్‌లోని ముఖ్యాంశాలివీ..**

తమపై కేసుల దర్యాప్తు లేదా ట్రయల్‌పై చట్టసభల సభ్యుల పలుకుబడి ప్రభావం ఉంది. ట్రయల్ పూర్తవడాన్ని అనుమతించడం లేదు. సుప్రీంకోర్టు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నా.. హైకోర్టులు పర్యవేక్షిస్తున్నా.. ఎంపీలు, ఎమ్మెల్యేలపై పెద్దసంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇది దేశ ప్రజాస్వామ్యానికే మచ్చ.



ప్రజాప్రతినిధుల కేసులను విచారించే ప్రత్యేక కోర్టులకు ఇతర రెగ్యులర్ కేసుల విచారణ బాధ్యతలు అప్పగిస్తున్నారు.

కొన్ని కేసుల్లో నిందితులు నిర్దిష్ట తేదీల్లో కోర్టుకు హాజరు కావడంలేదు. దీంతో సాక్షుల వాంగ్మూల నమోదు ప్రక్రియ సాగడం లేదు. నిర్ధారిత తేదీల్లో సాక్షులను కోర్టుల్లో హాజరుపరిచేందుకు ప్రాసిక్యూషన్ సమర్థ/సీరియస్ చర్యలు తీసుకోవడం లేదు. సాక్షులకు సమన్లు జారీ చేసి నిర్ణీత తేదీన కోర్టుకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రత్యేక కోర్టుకు అనుబంధంగా ఉన్న నోడల్ ప్రాసిక్యూషన్. సాక్షులను ప్రవేశపెట్టడంలో సదరు అధికారి విఫలమైతే జిల్లా ఎస్పీ నుంచి లిఖితపూర్వకంగా వివరణ కోరాలి. అవసరమైతే చర్య తీసుకోవాలని కోరాలి.

అరుదైన, అనివార్య కేసుల్లో తప్ప ట్రయల్ కోర్టులు ఈ కేసుల విచారణను వాయిదా వేయరాదని ఆదేశాలిచ్చినా.. సదరు ప్రత్యేక కోర్టులు ఉదారంగా వాయిదాలు మంజూరు చేస్తున్నాయి.

సుమోటో రిట్ పిటిషన్లలో వివిధ హైకోర్టులు ఉత్తర్వులు జారీచేసినా కేసుల ట్రయల్‌లో చెప్పుకోదగిన పురోగతి లేదు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధుల కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు సుప్రీంకోర్టు తదుపరి ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

రాజ్యాంగం వాక్‌స్వాతంత్ర్యం, భావవ్యక్తీకరణను ప్రసాదించింది. సమాచార హక్కు వాటిలో భాగం. చట్టసభల సభ్యులపై కేసుల విచారణ పురోగతి గురించి తెలుసుకునే హక్కు పౌరులకు ఉంది. హైకోర్టు వెబ్‌సైట్‌లో శాశ్వత ట్యాబ్ ఉంటేనే.. మొత్తం సమాచారం సేకరించడానికి అవకాశం ఉంటుంది. చట్టసభల సభ్యుల నేరచరిత, ట్రయల్ పురోగతి.. జాప్యానికి కారణాలు కూడా తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంది. ఈ వివరాలు హైకోర్టు వెబ్‌సైట్లలో లేవు. ఏ సైట్‌లోనూ ప్రజాప్రతినిధుల కేసులను విచారించే ప్రత్యేక కోర్టుల ఆదేశాలను అప్‌లోడ్ చేయలేదు. ఈ కేసుల విచారణ పురోగతిని హైకోర్టులు నెలవారీగా సమీక్షించాలి. వెబ్‌సైట్‌లో డేటా అప్‌లోడ్ చేయాలి. జాతీయ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ మాదిరిగా ఒక వెబ్‌సైట్‌ను రూపొందించాలి.

ఎంపీలు, ఎమ్మెల్యేలపై కేసులను విచారించే ప్రత్యేక కోర్టులు వాటి ట్రయల్ పూర్తయ్యాకే ఇతర కేసులు చేపట్టాలని ఆదేశాలివ్వాలి. అన్ని జిల్లాల ప్రిన్సిపల్–సెషన్స్ జడ్జీలు.. ప్రజాప్రతినిధులపై కేసుల ట్రయల్ పూర్తయిన తర్వాతే ఆయా కోర్టులకు రెగ్యులర్ వర్క్ కేటాయించాలి.

భారతీయ నాగరిక్ సురక్ష సంహిత–బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 346 (గతంలో సీఆర్‌పీసీ సెక్షన్ 309) ప్రకారం.. మూడేళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్న ప్రజాప్రతినిధుల కేసులపై కోర్టులు రోజువారీ విచారణ జరపాలని సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీచేయాలి. అలాగే కోర్టులకు వరుసగా రెండుసార్లు హాజరుకాని ప్రజాప్రతినిధుల అరెస్టుకు నాన్–బెయిలబుల్ వారెంట్లు జారీచేయాలి.

నిషేధాజ్ఞలు ఉల్లంఘించినందుకు వివిధ రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులపై 863 కేసులు దాఖలయ్యాయి. వీటిలో ఏడాదికిపైగా పెండింగ్‌లో ఉన్న కేసులను కొట్టివేయాలి.

**లోక్‌సభలో సగం మందిపై క్రిమినల్ కేసులు..**

2024లో ఏర్పడిన ప్రస్తుత లోక్‌సభలో సగం మందిపై క్రిమినల్ కేసులున్నాయి. 251 మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉండగా, వాటిలో తీవ్ర నేరాభియోగాలు ఎదుర్కొంటున్నవారు 170 మంది ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని 80 మంది ఎంపీల్లో 40 మందిపై క్రిమినల్ కేసులు ఉండగా.. వారిలో 34 మందిపై తీవ్ర అభియోగాలు ఉన్నాయి. అలాగే మహారాష్ట్రలో 24 మంది ఎంపీలపై, పశ్చిమ బెంగాల్లో 22 మంది, బిహార్‌లో 21 మంది, తమిళనాడులో 26 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.

**తెలుగు రాష్ట్రాల్లో..**

ఆంధ్రప్రదేశ్‌లో 13 మందిపై క్రిమినల్ కేసులు ఉండగా.. వారిలో 9 మందిపై తీవ్రమైన నేరాభియోగాలు ఉన్నాయని హన్సారియా తెలిపారు. తెలంగాణలో 17 మంది పై క్రిమినల్ కేసులు ఉండగా, వారిలో 12 మందిపై తీవ్రమైన అభియోగాలు ఉన్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ సీబీఐ కోర్టులో 28 కేసులపై విచారణ జరుగుతుండగా.. వాటిలో నాలుగు కేసులపై స్టే ఉందంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన నివేదికను ఆయన ప్రస్తావించారు. ఆ సీబీఐ కోర్టులో దాదాపు 140 డిశ్చార్జి పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని కూడా హైకోర్టు పేర్కొందన్నారు.

**తెలంగాణ హైకోర్టులో 313 పెండింగ్ కేసులు...**

తెలంగాణ హైకోర్టులో 172 మంది సిటింగ్ ప్రజాప్రతినిధులు, 26మంది మాజీలపై 313 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని హన్సారియా వెల్లడించారు. 'ఎంపీలు, మాజీ ఎంపీలపై 121, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలపై 112 కేసులు ఉన్నాయని 2019 ఆగస్టు 25న సీబీఐ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన నివేదికలో పేర్కొంది. వీటిలో 31 కేసులపై విచారణ జరుగుతున్నట్లు తెలిపింది. 2000లో చార్జిషీటు దాఖలైన కేసులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, దర్యాప్తు పూర్తి చేసేందుకు, ఆరోపణలను రుజువుచేసేందుకు తమ వద్ద సరైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేవని సీబీఐ ఆవేదన వ్యక్తం చేసింది' అని హన్సారియా గుర్తుచేశారు.

**2023లో సుప్రీం కీలక ఆదేశాలు..**

ప్రజాప్రతినిధులపై పెండింగ్‌లో ఉన్న 5వేలకుపైగా కేసుల విచారణను వేగవంతం చేసేందుకు సుప్రీం కోర్టు 2023 నవంబరు 9నే కీలక ఆదేశాలు జారీచేసింది. సత్వర పరిష్కారానికి హైకోర్టులు స్వయంగా ట్రయల్‌ను పర్యవేక్షించాలని నిర్దేశించింది. అరుదైన, అనివార్యమైన సందర్భాల్లో తప్ప ప్రత్యేకకోర్టులు కేసుల విచారణను వాయిదా వేయొద్దని ఆదేశించింది. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసుల ట్రయల్‌కు ప్రాధాన్యమివ్వాలని హైకోర్టులు, జిల్లా జడ్జీలు, ప్రత్యేక కోర్టులకు ఆదేశాలిచ్చింది. పెండింగ్‌లో ఉన్న 5వేలకుపైగా కేసు ల్లో 2వేలకేసులపై ప్రత్యేక కోర్టులు 2023లో నిర్ణయాలు వెలువరించి పరిష్కరించాయని హన్సారియా గత ఏప్రిల్ 22న నివేదించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసిన సర్పంచ్ తోట శ్రీహరి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 9

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని రాగిమానుపెంట పంచాయతీ సర్పంచ్ తోట శ్రీహరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ను తాడేపల్లి గెస్ట్ హౌస్ లో కలిసి బంగారుపాళ్యం నుంచి రాగిమానిపెంట వరకు 8 కిలో మీటర్ లు రహదారి గత రెండు సంవత్సరాలగా చాలా అద్వానం గా గుంతల మయమై రాకపోకలకి ప్రధాన సమస్యగా మారిందని కనీసం అధికారులు ఈ రోడ్డు నందు ఒక చిన్న గుంతను కూడా ఇంత వరుకు పుడ్చలేదని ఈ రహదారి రాగిమానిపెంట తో పాటు వెలుతురుచేను, కే ఎం కండ్రిగ మరియు కీరమంద, కోడలమదుగు, బండ్లదొడ్డి గ్రామ పంచాయతీలలో ఉండే సుమారు 30 గ్రామాలలో 10 వేల మంది నివసిస్తున్నారు వీరిందరికీ ప్రధాన రహదారి రాగిమానిపెంట రహదారినే ప్రతిరోజు స్కూల్స్ కి కాలేజీ లకు కి 1000 మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారని వీరితోపాటు ప్రతిరోజు గ్రానైట్ లారీలు పాల వ్యానులు ,ప్రయాణిస్తుంటారు ఈ రహదారి తమిళనాడు కి లింక్ రోడ్డు కావడంవల్లా కాణిపాకం గుడికి కి నిత్యం ప్రయాణిస్తుంటారు,ఇంకా మామిడి పంట కాలంలో ఈ ఐదు పంచాయతీలతో పాటు తమిళనాడు నుంచి కూడా



వాహనాలు ఎక్కువగా వస్తుంటాయి ఇంత రద్దిగా ఉన్న రోడ్డు గుంతల మయమై తరచూ ప్రమాదాలకి నిలయంగా మారింది అత్యవసర సమయాలలో రోగులు హిస్పిటల్ కు బంగారుపాళ్యం వెళ్ళాలి అన్నా ఈ మార్గం లోనే మరణించే పరిస్థి సకాలంలో హాస్పిటల్ కు వెళ్లలేని పరిస్థితి ఉందని విద్యార్థులు సకాలంలో పాఠశాలలకి వెళ్లలేని పరిస్థితి ఈ దుస్థితి గత ఆరు ఏడు సంవత్సరాలనుండి అనుభవిస్తున్నాం పలుమార్లు మండల సర్వసభ్య సమావేశంలోనూ,కలెక్టర్ కు అదేవిదంగా పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం సూన్యం హామీలతోనే సరిపెడుతున్నారు అని మాకు మీరు దయ ఉంచి విముక్తి కల్పించాలని లిఖితపూర్వకంగా తెలియచేయడం జరిగినది

అదేవిధంగా మా గ్రామ పంచాయతీ వాసి వీర జవాన్ కార్తీక్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన సమయంలో ప్రభుత్వం ఏమ్మెల్యే స్పందించిన తీరుకు ధన్యవాదములు తెలియచేస్తున్నాను గ్రామ పంచాయతీ లో హౌసింగ్ కాలనీకి కార్తీక్ పేరు పెట్టినట్లు తెలియచేసానని ఆకుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరానని తెలియచేసాను గౌరవ ముఖ్యమంత్రి స్పందించి శ్రద్దగా విని తప్పకుండా అర్జీని పరిశీలించి రాగిమానుపెంట రోడ్డు పనులు పూర్తి చేస్తాం అని తెలియచేసారని సర్పంచ్ తోట శ్రీహరి తెలిపారు

# ఈ నెల 13 న ముస్లింలు కు షబేబరాత్ పండుగ



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.9

ముస్లింలు ఈనెల 13వ తేదిన షభేబరత్ పండుగను నిర్వహించు కోనున్నట్లు బంగారుపాళ్యం మండల ప్రభుత్వ ఖాజీ కే యం ఐ యం డి ఖిజర్ మిఫ్తాహి ఒ ఖాసీమి ఒక ప్రకటన లో తెలిపారు మరణించిన తమ పూర్వికుల ఆత్మ శాంతి కోసం షబేబరాత్ పండుగ సందర్భంగా ముస్లింలందరు ఈ పండుగ రోజు రాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు

# పుష్పాలంక వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వెంకాయమ్మ



కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:

దర్శి నియోజకవర్గం, కురిచేడు లోని శ్రీ వాణీ కళ్యాణ మంటపం నందు దర్శి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు పెండేల సాంబశివరావు కుమార్తె నాగవెంకట కనిష్కా పుష్పాలంకరణ వేడుకలో దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే, జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వీరివెంట జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, సర్పంచ్ కృష్ణయ్య,యంపిటీసు ఆవుల లక్ష్మీ వెంకటరెడ్డి, వెంకట నర్సయ్య, కానాల శివారెడ్డి, పార్టీ జిల్లా అదికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, నియోజకవర్గం ఇంటలెక్స్ వల్ వింగ్ అద్యక్షులు వీరగంధం కోటయ్య, దర్శి వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కండే గంగయ్య, పంచాయతీ రాజ్ వింగ్ అద్యక్షులు మేరువ సుబ్బారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు నిమ్మకాయల రాజయ్య, మండల పార్టీ కన్వీనర్ యన్నాబత్తుల వెంకటసుబ్బయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి నాగిరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, నాయకులు నుసుం ప్రతాప్ రెడ్డి, మేరువ పిచ్చి రెడ్డి, సారెడ్డి నాగిరెడ్డి, షేక్ మౌలాలి, అంకె గోపాలకృష్ణ, అనుగొండ వెంకటనారాయణ, తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



వెలిగండ్ల, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:

వెలిగండ్ల మండలం కంకణంపాడులో విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృత్తి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు కంకణంపాడుకి చెందిన కారుమంచి పెద్దబాదర్ల (78) ఆదివారం మధ్యాహ్నం తోటలో వెళ్లి గడ్డికి నీలు పెడుతుండగా పక్కనే ఉన్నా విద్యుత్ తీగా తగిలి మృతి చెందాడు. కుటుంబం కథనం మేరకు భూస్వామి నిర్లక్షం వలనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు.

# బిఆర్ అంబేద్కర్ గురుకులాలలో 5వ తరగతి ఇంటర్ ప్రథమ సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానం

## 2025 మార్చి 3 వరకు గడువు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 9

2025–2026 విద్యా సంవత్సరానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆంధ్రప్రదేశ్ గురుకులాల విద్యా సంస్థ ల ఆధ్వర్యంలో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశానికి ఈనెల 7 నుంచి మార్చి 3 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోడూరు బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ ఓ ప్రకటనలో తెలియజేశారుబాలురు బాలికల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారుఇతర సమాచారం కొరకుhttps://apbragcet.apcfss.in సైట్ ను నుసంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# స్వామివారిని దర్శించుకున్న గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వం విప్ యార్లగడ్డ వెంకట్రావు



కాణిపాకం ,ఫిబ్రవరి 9 స్వర్ణ సాగరం

స్వామివారిని దర్శించుకున్న గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వం విప్ యర్లగడ్డ వెంకట్రావు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న గన్నవరం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఖోఖో వరల్డ్ కప్ విజేతను అభినందించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:

ముండ్లమూరు మండలం, ఈదర గ్రామానికి చెందిన పోతిరెడ్డి శివారెడ్డి ఖోఖో ప్రపంచ కప్ సాధించడం లో అసాధారణ ప్రతిభ కనబరిచిన విషయం అందరికి తెలిసిన విషయమే. ఆదివారం దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ లు ప్రపంచ కప్ విజేత శివారెడ్డి ని ఘనంగా సన్మానించి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు సీదా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 9

మండలంలోని పల్లిపాడు పినాకిని గాంధీజీ సత్యాగ్రహఆశ్రమంలో ఆదివారంకో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థన లుజరిగాయి. ఈ కార్యక్రమం ముందుగా ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి మరియు ఎన్.రాఘవరెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి మరియు ఆశ్రమ స్థలదాత పోనక కనకమ విగ్రహానికి పట్టు వస్త్రము మరియ నూలు మాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల విద్యార్థులకు ఆశ్రమ స్థల దాత స్వతంత్ర సమరయోధురాలు పోనక కనకమ్మ జీవిత విశేషాల గురించి వివరించారు, అనంతరం పిల్లలకు తినుబండారాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో ఏపీ ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాగూర్



కాణిపాకం ,ఫిబ్రవరి 9 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాగూర్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ , మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చిత్తూరు జిల్లా ఇన్చార్జి న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ , కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం స్వామివారి చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, చిత్తూరు కోర్టు జడ్జిలు, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, ఐరాల ఎమ్మార్వో, కాణిపాకం ఎస్.ఐ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడలో నడుద్దాం ఆయన ఆశయాలను కొనసాగిస్తాం



## : డాక్టర్ జీవరత్నం

పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 9

పూతలపట్టు మండలంలో స్థానిక అంబేద్కర్ భవనంలో ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని మండల దళిత నాయకులు తీర్మానించారు ఈసారి వైభవంగా కనివిని ఎరుగని విధంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా చేయాలని నిర్ణయించుకున్నారు మండలంలో ఉన్న బడుగు బలహీనవర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీస్ అందరూ మమేకమై జరగబోవు జన్మదిన వేడుకలను సుమారు 1000 మంది తో ఘనంగా ఉత్సవ కార్యక్రమాలు జరుపుకోవాలని నిర్ణయించడమైనది! ఈకార్యక్రమంలో డాక్టర్ జీవరత్నం చిత్తూరు చుడ జూనియర్ ప్లానింగ్ఆఫీసర్ సర్పంచ్ ఎమ్మెస్ మనీ షణ్ముగం, రామమూర్తి, వెంకటరమణ, జయపాల్, కంజేరి షణ్ముఖం, ఉమాపతి, బాలాజీ, నయనం పల్లె రవి, కొత్తకోట నాగరాజు, అమర్నాథ్, మురగయ్య, రాజేంద్ర, నాగరాజు, సుందర్ రాజ్ తదితరులు పాల్గొన్నారు!

# ఎమ్మెల్యే ఏలూరి కృషితో ఫిల్టర్ బెడ్ లకు నిధులు

## డిఎంఎఫ్ నిధుల కింద 18: 50 లక్షలు మంజూరు

## అనంతవరం ఫిల్టర్ బెడ్ రూ .10 లక్షలు

## పోలూరు ఫిల్టర్ బెడ్ కు రూ.8.50 లక్షలు

పర్చూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:

యద్దనపూడి మండలంలో అనంతవరం పోలూరు రక్షిత మంచినీటి పథకాల ఫిల్టర్ బెడ్ ల మరమత్తులకు నిర్వహణకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో జిల్లా కలెక్టర్ అండ్ చైర్మన్ జె. వెంకట మురళి



డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాపట్ల జిల్లా, పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గం యద్దనపూడి మండలం అనంతవరం, పోలూరు గ్రామంలో ఆర్ డబ్ల్యు ఎస్ స్కీమ్‌కు ఫిల్టర్ బెడ్ లు అద్వానంగా మారడం సురక్షిత మీరు అందంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫిల్టర్ బెడ్ మరమతులకు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని దీంతో ఫిల్టర్ బెడ్ మీడియాను మార్చడం కోసం జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధులను ఆర్డబ్ల్యూఎస్ అధికారుల అంచనాల మేరకు అంచనా వ్యయం రూ.10 లక్షలు, రూ. 8.50 లక్షలు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఆర్డర్ జారీ విడివిడిగా జారీ చేశారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి కృషి పట్ల తమ గ్రామంలో అన్నిటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ముత్యాల నారాయణరెడ్డిని సన్మానించిన గ్రామస్తులు



సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:

సిఎస్పురం మండలం అయ్యలూ రి వారిపల్లి గ్రామంనకు చెందిన ముత్యాల నారాయణరెడ్డిని వైసిపి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అయ్యలూరివారిపల్లి గ్రామస్తులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. వైసీపీ అధిష్టానం ఆదేశాలతో ముత్యాల నారాయణరెడ్డిని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, గంటా వెంకట్రామిరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, సన్నపురెడ్డి శివారెడ్డి, పాలుగుల్ల వెంకట్ రెడ్డి, పెద్దిరెడ్డి రామిరెడ్డి, డబల్ రెడ్డి, గూడపు రెడ్డి రమణారెడ్డి, పాలుగుళ్ళ నారాయణరెడ్డి, ముత్యాల తిరుమలరెడ్డి, పాలుగుళ్ల తిరుపతిరెడ్డి, బాణాల వెంకటనారాయణ, గంటా త్రివేణి రెడ్డి, సురేంద్ర, గంటా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానములను పరిశీలించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ శ్రీనివాస్



పామూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09.

పామూరులో వేంచేసి ఉన్న శ్రీ మదన వేణుగోపాల స్వామి, శ్రీ భుజంగేశ్వర స్వామి వారి దేవాలయల అభివృద్ధిలో భాగంగా ఆలయ ప్రాంగణంలో పలు నూతన నిర్మాణాలకు ఎండోమెంట్ దేవాదాయ ధర్మాదాయ శాఖ గుంటూరు జోన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు పరిశీలించారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, వరదరాజ స్వామి దేవాలయ మండపం, కోనేరు పునః ప్రారంభం, యాగశాల నిర్మాణాలు చేపట్టబోతున్నట్టు ఈవో శ్రీ గిరిరాజు నర్సింహ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలక మండలీ సభ్యులు, అర్చకులు, భజరంగ్ దళ్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తండ్రిని హత్య చేసిన తనయుడు



దొనకొండ, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:

ప్రకాశంజిల్లా, దొనకొండ మండలం, ఇండ్ల చెరువు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన పైడిపోవు ఏసు రైల్వే విశ్రాంత ఉద్యోగస్తుడిగా ఇంటి దగ్గర జీవనం కొనసాగిస్తున్నాడు. ఏసు కుమారుడు పైడి పోగు మరియదాసు కు మద్యం సేవించుటకు తండ్రి ఏసు డబ్బులు ఇవ్వలేదని కుమారుడు మరియదాసు మద్యం సేవించి, మద్యం మత్తులో తండ్రి ముఖాన్ని రంపంతో చెక్కి, గొంతు కోసి చంపటం జరిగినది. ఈ సంఘటన ఇండ్లచెరువు ఎస్సీ పాలెం లో తెల్లవారుజామున జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత రెండు రోజుల నుంచి మరియదాసు మద్యం సేవిస్తున్నాడని, ఈ క్రమంలోనే మద్యం సేవించుటకు తండ్రి ఏసు ను డబ్బులు అడగగా, తండ్రి డబ్బులు ఇవ్వలేదని చెట్లను కత్తిరించు రంపముతో తండ్రిని హత్య చేశాడని తెలిపారు. ఈ సంఘటన ఇండ్ల చెరువు ఎస్సీ కాలనీలో రాత్రి ఒంటిగంట సమయంలో జరిగిందని పోలీసుల ప్రాథమిక సర్వేలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సిఐ జి. అస్సాన్, దొనకొండ ఇన్చార్జ్ ఎస్సై ఎం శివ, డీఎస్పీ లక్ష్మీనారాయణ, సిబ్బంది ముద్దాయిని కస్టడీలోకి తీసుకొని ఆ ఆయుధాన్ని స్వాధీనం చేసుకొనటం జరిగినది.

# వైసీపీ నేత బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09.



సి యస్ పురం మండలం లోని అయ్యాలూరివారిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణ రెడ్డి, సిఎస్పురం మండల వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజన వెంకట రెడ్డి లు ఆదివారం వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద రెడ్డి, జిల్లాపరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ లను కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 10 నుంచి అయ్యాలూరివారి పల్లి గ్రామం లో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ గణపతి శిలా ప్రతిష్ట మహోత్సవం వేడుకలలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా తనను వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల భూచేపల్లి శివప్రసాద రెడ్డి కి ముత్యాల నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని ఈ సందర్భంగా ముత్యాల నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు ముత్యాల రమణారెడ్డి, ముత్యాల తిరుమల రెడ్డి ఉన్నారు.

# మాదక ద్రవ్యాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు ఎస్పీ ఏ ఆర్ దామోదర్










## హెల్మెట్ రక్షణ కవచం
## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలి
## కలెక్టర్ తమిళ్ తమీమ్ అన్సారియా
## ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్
## ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్

ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:

క్యాన్సర్, మత్తు పదార్థాల నియంత్రణ పై రైజ్ కృష్ణసాయి ఇంజినీరింగ్ కళాశాల, టెక్ బుల్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన మారథాన్ 5 కె ఎం రన్ %-% 2025 ను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ముఖ్య అతిథి గా పాల్గొన్ని ఒంగోలు మినీ స్టేడియం వద్ద 5 కె ఎం రన్ ప్రారంభించారు. ఈ 5కె ఎం రన్ లో యువత ప్రజలు ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ పరుగు మినీ స్టేడియం నుండి ప్రారంభమై మిరియాల పాలెం వద్ద యూ టర్న్ తీసుకోని తిరిగి మినీ స్టేడియం వద్ద ముగిసింది. ఈ పరుగులో విజేతలుగా నిలిచిన పురుషులు మరియు మహిళలు మొదటి బహుమతి -20,000, రెండవ బహుమతి -15,000, తృతీయ బహుమతి -10,000 లను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి యన్ విజయకుమార్ అందచేశారు. రైజ్ కాలేజీ ఎం డి భరత్, టెక్ బెల్స్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, రైజ్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శిద్ధా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, మాట్లాడుతూ నిషేధిత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, డ్రగ్స్, గంజాయి మరియు తదితర మా దకద్రవ్యాలకు బానిసలై కొంత మంది యువత తమ భవిష్య త్ను నాశనం చేసుకు ంటున్నా రని, క్షణకాలం సం తోషం కోసం నూరేళ్ల జీవిత ంలోని వెలుగును దూరం చేసుకోవ ద్దన్నారు. యువత ఆరోగ్యవం తమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచిం చారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తుపె ట్టుకుని క్రమశిక్షణతో చదువు కుంటూ జిల్లాకు మంచిపేరు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అన్నారు. అక్రమంగా మాదకద్రవ్యాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్యాన్సర్, వ్యాధి నిర్మూలన కొరకు ప్రజలందరూ అవగాహన కలిగి ఉండి, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలియచేసినారు. క్యాన్సర్ ముఖ్యంగా ఆహారపు అలవాట్లు, జీవన విధానంలో మార్పుల వల్ల, మద్యపానం సేవించడం వలన, పొగాకు సంబంధిత ఉత్పత్తులను తినడం వలన ఎక్కువ శాతం మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, మహిళలు ఎక్కువగా బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడుతున్నారని, ముందస్తు అవగాహనతో క్యాన్సర్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడవచ్చునని, క్యాన్సర్ తొలినాళ్లలో గుర్తించి తగు చికిత్స తీసుకుంటే సులువుగా కాన్సర్ ను జయించ వచ్చునని మరియు తగు జాగ్రత్తలు పాటించి పౌష్టికాహారం తీసుకుంటూ వ్యాయామాలను ఆచరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాణాలకు రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్ ధరించి బైక్ లపై ప్రయాణించడం వల్ల ప్రమాదాలలోని మరణాలను తప్పించవచ్చున్నారు. టూ వీలర్ ప్రమాదాల నియంత్రణకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎంతోమంది యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుని వారి కుటుంబాలకు జీవితాంతం తీరని శోకం కలిగిస్తున్నారన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పోలీసుల కోసం కాదని ప్రజల కోసమే అని విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, ప్రాణాలు విలువైనవని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ రన్ లో పాల్గొన్న యువతి, యువకులు ప్రజలకు క్యాన్సర్, మత్తు పదార్థాల నియంత్రణ, హెల్మెట్ పై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, రూరల్ సీఐ శ్రీకాంత్, తాలూకా సిఐ అజయ్ కుమార్, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐ రమణ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 9:-





చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం ఆదివారం బైరెడ్డిపల్లి జడ్ పి హైస్కూల్ నందు చెన్నై శంకర్ నేత్రాలయ మరియు మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిభిరం జరప డమైనది.ఈ చికిత్సా శిభిరం నకు మండలం లోని ప్రజలు 50మంది హాజర యినారు.కంటి శస్త్ర చికిత్స నకు 22మంది ఎంపికయినారు వారికి ప్రఖ్యాతి గాంచిన చెన్నై శంకర నేత్రాలయ హాస్పిటల్ నందు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుంది.వీరందరికి ఉచిత ప్రయాణం ,బోజనం,వసతి,మందులు అందజేయడం జరుగుతుంది. శస్ర చికిత్స లకు ఎంపికైన వారికి వారి సహాయకులకు ఈ రోజు మధ్యా హ్న భోజనం ,తాగునీరు ఏర్పాటు చేయ డమైనది. ఈ కార్యక్రమం లో శంకర నేత్రాలయడా,మురళి క్రిష్ణ,డా,శ్రీని వాసులు,డా .రమణ,డా,గంగాధరం చంద్ర,చిన్నప్ప , తదితరులు పాల్గొన్నారు

# నామకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఎల్ ఈరలక్కప్ప



గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 09

మండల కేంద్రంలోని హెచ్ అర్ హాట్టి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు చిక్కన్న మనవడు నామకరణ మహోత్సవ కార్యక్రమం వారి స్వగృహం నందు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప పాల్గొని బాలుడిని దీవించి ఆశీర్వదించడం జరిగింది. అనంతరం చిక్కన్న కుటుంబ సభ్యులు ఈరలకప్పను శాలువాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మేజర్ పంచాయతీ సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్, జగదీష్, రంగధామ, గుడ్డదహళ్లి నాగరాజు, తిమ్మన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణస్వామికి భక్తి శ్రద్ధలతో గోపూజ మహా నైవేద్య కార్యక్రమం



సి యస్ పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 09:

సి యస్ పురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో నారాయణస్వామికి అత్యంత ప్రీతికరమైన రోజు ఆదివారం కావడంతో శ్రీ నారాయణ స్వామిని దర్శించుకొనుటకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీ మంకాల వెంకట ప్రసాదు శర్మ స్వామివారి మూల విరాట్ కు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించిన అనంతరం పంచామృతాభిషేకం గోపూజ తదుపరి మహా నైవేద్యం సమర్పించారు. తదుపరి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరి రాజు నరసింహ బాబు, శ్రీ నారా యణస్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా టేబుల్స్ ని ఏర్పాటు చేసి అరటి ఆకులలో భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యని ర్వాహణాధికారి వీరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణస్వామి వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మి నేని చిన్న ఆదినారాయణ, కొమ్మినేని వెంకట్రావు, సిఎస్పురం ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, చావా సుబ్బయ్య, భక్తులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినాయక స్వామి సేవలో ముత్యాల నారాయణరెడ్డి



సిఎస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 09.

సిఎస్పురం మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో లక్ష్మీ వినాయక పవిత్ర ప్రతిష్ట కార్యక్రమంలో నిర్వహిస్తున్న సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి ఆలయ ఆవరణలో నీటితో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా వినాయక స్వామి ఆలయ ఆవరణలో పరిశుభ్ర కార్యక్రమంలో పాల్గొని శు భ్రం చేయడం పట్ల పలువురు గ్రామస్తులు ముత్యాల నారాయణరెడ్డిని అభినందించారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడం మా అదృష్టంగా భావిస్తాం

### రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:**

ధర్మవరం, పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడం మా అదృష్టంగా భావిస్తున్నామని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరము రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చింతలూరు సత్య నారాయణ భార్య కీర్తిశేషులు చిందలూరు పద్మావతమ్మల జ్ఞాపకార్థం కుమారులు కోడళ్ళు (సత్య కృపా సిల్క్స్ ధర్మవరం) నిర్వహించడం పట్ల రోటరీ క్లబ్ తరఫున కృతజ్ఞతలను తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ప్రతి శిబిరము దాతల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని,వేలాదిమంది పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడం మా ధ్యేయము అని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలతో పాటు శిబిరానికి వచ్చిన వారందరికీ కంటి వైద్యులు డాక్టర్ హేమ ంత్ పరీక్షలు నిర్వహించారని, ఇందులో 96 మంది రోగులు రాగా 73 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం డాక్టర్ తో పాటు క్లబ్బు కమిటీ వారు కూడా కంటిపట్ల తీసుకోవలసిన జాగ్ర త్తలను వారు వివరించారు. ఉచిత వైద్య చికిత్సలు, ఉచిత వసతి, ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత ఆపరేషన్, ఉచితంగా కంటి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీర్ క్లబ్ ఐఎస్ఓ రాజేశ్వరి, నరేందర్ రెడ్డి, బండారు చలం, కొండయ్య, సత్రశాల ప్రసన్నకుమార్, శివయ్య, గట్టు హరినాథ్, బి. శ్రీనివాసులు, పెరుమాళ్ళ దాస్, జయచంద్ర, మనోహర్ గుప్తా, బత్తలపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# జనసేన పార్టీలోకి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాల చేరికలు

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:**



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలోకి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి సమక్షంలో ధర్మవరం మండలం నాగలూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు చేరడం జరిగింది. చేరిన వారి పేర్లు ప్రకాష్ రెడ్డి,చిన్న పకీరప్ప,రాజారెడ్డి,గోవింద్ రెడ్డి, అనిల్, నితీష్, లింగమయ్య, వెంకటరాముడు, కదిరప్ప, సాయికుమార్, నాగేంద్ర, గంగాద్రి, నరసింహుడు, శివయ్య,రమణ, ఆంజనేయులు, జయసింహారెడ్డి, రాజశేఖర్, నరసింహులు తదితరులు చేరారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు.

# ప్రతి సోమవారం మునిసిపల్ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కార వేదికలు



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:**

ధర్మవరం మునిసిపల్ కార్యాలయం నందు ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేయడమైనది. ప్రజలు మునిసిపల్ సేవలకు సంబంధించిన తమ సమస్యలను సత్వర పరిష్కారం కోసం ఈ వేదికను ఉపయోగించుకోవాలని ధర్మవరం పుర ప్రజలందరికీ తెలియజేయడమైనది.

# ఘనంగా జన్మదిన వేడుకలు




**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 09**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎడిసిసి బ్యాంక్ జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద రంగా రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. మడకశిర మండల ఆమిదాలగొంది గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో అన్నదానం మరియు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని జరిపారు. మా నాయకుడు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాల తో ఉండాలని అభిమానులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దగంగా, హరి ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాంబ్లింగ్‌పై ఉక్కు పాదం



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:**

ధర్మవరం సబ్ డివిజన్‌లో అసాంఘిక కార్యకలాపాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్న పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు పేకాటరాయులను పట్టుకున్నారు. ధర్మవరం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి.హేమంత్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ధర్మవరం పట్టణంలోని గుడ్ షీట్ కొట్టాల ప్రాంతంలో, శంకర్ రెడ్డి స్కూల్ వద్ద సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద నుండి రూ. 27,320 నగదును సీజ్ చేశారు. ధర్మవరం సబ్ డివిజన్లో ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలైన గ్యాంబ్లింగ్, మటకా, ఇతర అక్రమ కార్యకలాపాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచబడుతోంది. ఈ సందర్భంలో, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఆసక్తి చూపకుండా చట్టాన్ని గౌరవించాలని సూచించారు.

# జాతీయ పోటీలకు చిగీచర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎంపిక

### హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 08:**



ధర్మవరం జాతీయ పోటీలకు మండల పరిధిలోని చిటిచెర్ల ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి చదువుతున్న యశస్విని అనే విద్యార్థిని ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి సీనియర్ జూడో పోటీలలో మా పాఠశాల విద్యార్థి 52 కేజీల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయిలో ఆరవ స్థానం సాధించి, కేవలం 15 సంవత్సరాల అతి చిన్న వయసులోనే రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతీయ పోటీలకు అర్హత సాధించడం నిజంగా గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. అదేవిధంగా జనవరి 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఉత్తరాఖండ్లో జరిగే జాతీయ క్రీడలకు జూడో ఆటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్, పాఠశాల విద్యార్థులు, పాఠశాల కమిటీ, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు జాతీయ స్థాయికి ఎంపికైన యశస్విని ను అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి ఆర్డీవో మహేష్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09:**

ధర్మవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ జరుగుతోందని తెలిపారు. వేగంగా ప్రామాణికమైన విధానాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. డివిజన్ పరిధిలో అభ్యంతరము లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలకంగా ముందడుగు వేయడం జరిగిందని తెలిపారు. దీనివల్ల నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఒక మంచి అవకాశం రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ జీవో నెంబర్ 30ను అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2025 పేరిట భూముల క్రమ భద్రీకరణ చేపడతామని తెలిపారు. డిసెంబర్ 31 వరకు ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే పంపిణీ చేస్తామని తెలిపారు. తమ పూర్తి వివరాలను నిర్దేశించిన ధ్రువీకరణ పత్రాలతో మీ సేవ ద్వారా అప్లోడ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. 2019 అక్టోబర్ 15 ప్రామాణిక తేదీగా తీసుకొని ఆ తేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామని తెలిపారు. అంతేకాకుండా అత్యంత వేగంగా ప్రమాణమైన దరఖాస్తు విధానాన్ని మీసేవ ద్వారా అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. దారిద్య రేఖకు దిగువన ఉండి 151 నుండి 300 గజాలలోపు అక్రమణులకు బేసిక్ ధరలో 15 శాతము రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇదే విభాగంలో దారిద్రేకకు ఎగువన ఉన్నవారు 200 శాతం బేసిక్ ధర పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుందని తెలిపారు. 450 గజాలకు మించిన ఆక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదురెట్లు 100 శాతము రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుందని తెలిపారు. అర్హుల జాబితా ఖరారు అయిన తర్వాత ఆ వివరాలను తహసిల్దార్ల కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ లో కార్యాలయాల వద్ద పంపడం జరుగుతుందన్నారు.



# నారాయణ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు



### వివిధ పనులకు ఎస్టిమేషన్ కొలతలు చేపట్టిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి హెచ్ శ్రీనివాస్

**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 09.**

ప్రకాశం జిల్లా సి.యస్.పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సూచనల మేరకు దేవస్థానంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొరకు దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఎండోమెంట్ దేవాదాయ ధర్మాదాయ శాఖ గుంటూరు జోన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ సి.హెచ్. శ్రీనివాస్ దేవస్థానమును సందర్శించి మహాప్రాకార మండపము నిర్మాణము కొరకు, నేషనల్ హైవే కోవిలంపాడు నుండి మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానమునకు వచ్చు దారిలో ఆర్చి నిర్మాణము, మహా ద్వారము, అన్నదాన బిల్డింగ్, దాతల సహకారంతో రెండు రేకుల షెడ్డులు, భక్తులకు అవసరమగు టాయిలెట్స్ లకు ప్లాన్స్ ఎస్టిమేషన్లు తయారు చేయుటకు కొలతలు తీసుకొవడం జరిగినది. త్వరలో మహాప్రాకార మండపము ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శ్రీ నారాయణస్వామి కార్యనిర్వహ ణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్నఆది నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటరావు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యులూరివారిపల్లి గ్రామంలో భీష్మ ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమం




**సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 09.**

సిఎస్పురం మండలం లోని అయ్యలూరివారి పల్లి గ్రామంలోని భీష్మ ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమంను సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పామూరు ఖండన ప్రచారక్ యం అచ్యుతరావు పాల్గొని సమరత సేవా ఫౌండేషన్ సభ్యులకు పలు సూచనలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ధర్మనిది సభ్యత్వాలు, సి యస్ పురం మండల కేంద్రంలోని 10 సభ్యత్వాలు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యులు నేలటూరి రమణారెడ్డి, రమణారెడ్డి గ్రామ ధార్మిక సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కు ఏర్పాటును పరిశీలిస్తున్న గ్రామ పెద్దలు



### 10 నుంచి లక్ష్మీ గణపతి శిలా ప్రతిష్ఠా మహోత్సవం

**సిఎస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 09.**

సిఎస్పురం మండలంలోని అయ్యాలూరి వారి పల్లి గ్రామంలో ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు శ్రీ లక్ష్మీ గణపతి శిలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, ద్వాజస్థంబ ప్రతిష్ట, స్వామి వారి గ్రామోత్సవం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, 12వ తేదీ ఎడ్లతో బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్

**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 09**



అమరాపురం మండలం గొల్లమారనపల్లి గ్రామానికి చెందిన మహాలింగప్ప గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని మహాలింగప్ప దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన సత్యసాయి జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు డాక్టర్ శివప్రసాద్. ఈ సందర్భంగా మహాలింగప్ప కుటుంబ సభ్యులు డాక్టర్ శివప్రసాద్ ను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే గొల్లమారనపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడండి వచ్చే ఎలక్షన్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి రావడం జరుగుతుందని నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇవ్వడం జరిగింది. పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లప్పుడూ నేను అండంగా ఉంటానని కూటమి నాయకులు చేస్తున్న అరాచకాలను ఎండగట్టడానికి సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



## వివాహ కార్యక్రమానికి హాజరైన మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప



మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 09

మడకశిర పట్టణం టిటిడి కళ్యాణ మండపం నందు ఉప్పార్లపల్లి కురుబ దొడ్డయ్య కూతురి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మడకశిర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప. ఈ సందర్భంగా మా ఆహ్వానాన్ని మన్నించి వివాహ కార్యక్రమానికి హాజరైన ఈరలక్కప్ప కు దొడ్డయ్య కుటుంబం సభ్యులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి నరసింహమూర్తి, టీడీపల్లి రంగనాథ్, శేషు, హెచ్ కె అంజలి, కేకాతి శివరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## జామియా మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న



తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 09

మడకశిర పట్టణంలో టిప్పు సుల్తాన్ పరిపాలన కాలంలో దాదాపు 250 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన జామియా మసీదును ముస్లిం సోదరులు నూతన హంగులతో కొత్తగా ఎక్కడ లేని విధంగా మసీదు భవనాన్ని నిర్మించినందుకు ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మసీదు నిర్మాణాలకు మరియు ముస్లిం సోదరుల అభివృద్ధికి ఎల్లవేళలా కూటమి ప్రభుత్వంలో మా సహాయ సహకారాలు ఉంటాయి అని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, దాసిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓ బుళేష్, మాజీ సర్పంచ్ మాధవ రాజు, కౌన్సిలర్లు ఉమా శంకర్, తెలుగు యువత తిమ్మరాజు, ముస్తఫా, మహబూబ్ బాషా, సక్లైన్ ,నజీర్, అసిదుల్ల, కార్యదర్శి ఈరన్న, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో ఉత్సవాలపై సమీక్ష

అమరాపురంస్వర్ణ సాగరం పిబ్రవరి 9

మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సోమవారం మధ్యాహ్నం సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు యం.యస్.రాజు,మాజీ శాసన మండలిసభ్యులు శ్రీ.గుండుమల తిప్పేస్వామిలు హాజరవుతున్నట్లు నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామచంద్రప్ప, సీనియర్ టిడిపి నాయకులు కుమార్ స్వామి, జయ కుమార్, తిప్పజ్జ, ఓంకార్ స్వామి,కృష్ణమూర్తిలు తెలిపారు. అతిథి గృహం నందు జరిగే ఈ సమావేశానికి గ్రామ పెద్దలు వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

## శ్రీ మాత కేంచమాంబ దేవి జలది ఉత్సవాలకు తరలి వెళ్లిన పెమ్మన్న కుటుంబీకులు



అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 09:

మండల పరిధిలోని గౌడ కుంట గ్రామం నందు శ్రీమాతా కేంచమాంబ దేవి ఉత్సవాలలో భాగంగా నేడు సోమవారం జలది ఉత్సవాలకార్యక్రమానికి మద్దనకుంట గ్రామ పేమ్మన్న వంశస్థులు మద్దన్న కుంట గ్రామం నుండిమరియు అమరాపురం పురవీధుల గుండా ఎద్దు బండ్లు మరియు ట్రాక్టర్లు దేవుని తో ఊరేగింపు తో ఉరుము డప్పు వాయిద్యాలతో అమరాపురం పట్టణం పురవీధుల గుండా గౌడనకుంట గ్రామానికి వెళ్లడం జరిగింది.ప్రజలనుఎంతో గానో ఆకట్టుకున్నాయి. పి ఎస్ మంజునాథ్ మరియు నంజుండేశ్వర నేతృత్వంలో భారీ ఎత్తున మహిళలు జ్యోతుల మరియు కలస ప్రదర్శనలతో శ్రీమాతా కేంచమాంబ దేవి ఉత్సవాలకు ఘనంగాతరలి వెళ్లడం జరిగింది.సోమనల్లి జానకల్లు గోత్రం ఒక్కలిగా కులస్తులకు ఒక గర్వకారణంగా బారి పండగ వాతావరణం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఓ ప్రకటనలో తెలిపారు. నేడు జరగబోవుజలది ఉత్సవాలను భక్తులు అత్యధికంగా హాజరు కావడం జరిగింది దేవుని పాత్రకు కృపలో పాల్గొనడం కాగలరని ఆలయ కమిటీ సభ్యుల తరుపున వారు కోరుతున్నట్లు వారు తెలిపారు.

## మడకశిర పట్టణంలో నూతనంగా నిర్మించిన జామియా మసీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

# మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 09

ఈరోజు మడకశిర పట్టణంలో ఆర్య పేట నందు నూతనంగా నిర్మించిన జామియా మసీద్ ప్రారంభోత్సవ వేడుకల్లో మడకశిర నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప పాల్గొని, జామియా మసీదును ముస్లిం సోదరులు నూతన హంగులతో కొత్తగా ఎక్కడ లేని విధంగా మసీదు భవనాన్ని నిర్మించినందుకు ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మడకశిర మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వైయస్సా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పక్రుదిన్ కి ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో బాధపడుతూ తుమకూరు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అందుకుని మడకశిర పట్టణంలో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పక్రుదిన్ భాష. విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఎ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల మీకు తోడుగా ఉంటుందని అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని సూచించడం జరిగినది. వారితో పాటు మాజీ మంత్రివర్యులు హెచ్ బి నరసేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు రాంతుళ్ళ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మానపల్లి నరసింహమూర్తి, ముస్లిం ఐక్యవేదిక మడకశిర తాలూకా అధ్యక్షుడు వసిమ్ బేగ్, కురుబ శేషు, జబి ఉల్లా, దూబేషాబ్, అక్రమ్, అరుణ్ భాష, నరసింహ, అంజలి, రంగనాథ్, శివరాజ్,యంజారప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ కెంచమాంబదేవికి విశేషపూజలు



అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 9

మండల పరిధిలో గౌడనకుంట గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద జాత్ర ఉత్సవాలలో ఆదివారం అమ్మవారి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా పూజ కార్యక్రమాన్ని నిర్వహించి గుంటనూరు ద్యామలాంబ దేవి తీర్థప్రసాదాన్ని భక్తులకు వినియోగం చేశారు. ఈ సందర్భంగా కేంచామాంబ దేవికి విశేష పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంచమాంబ దేవి దేవస్థాన సేవా సమితి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. నేడు జలదిఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



కాణిపాకం ఫిబ్రవరి 9 స్వర్ణ సాగరం

తవణంపల్లె మండలం, తెల్లగుండ్లపల్లె గ్రామానికి చెందిన యోగమాంబ, కోదండ నాయుడు దంపతుల కుమారుడు భగత్ వివాహ వేడుకలకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మరియు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆదివారం రాత్రి కాణిపాకంలో గల సిడిఎం కళ్యాణ మండపం లో జరిగిన భగత్ మరియు తేజశ్రీ వివాహ వేడుకలకు హాజరై, నూతన వధూవరులను శాసనసభ్యులు మురళీమోహన్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళ పాటు సుఖసంతోషాలతో దాంపత్య జీవితం గడపాలని నిండు మనస్సుతో వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కులగణన.... తప్పుల తడక

### -రీ సర్వేకు బీఆర్ఎస్ డిమాండ్

తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఫిబ్రవరి 09 : బీసీ కుల గణన తప్పుల తడకగా ఉన్నదని, వెంటనే రీ సర్వే చేపట్టాలని, బీసీల జనాభాను కావాలనే తగ్గించిన సిఎం రేవంత్ బీసీలకు క్షమాపణ కోరాలని, ఎన్నికల ప్రచారంలో, ప్రభుత్వంలోనూ బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేసేదాకా వదిలిపెట్టమని, బీసీలకు జరిగిన అన్యాయాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకుపోతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ బీసీ నేతలతో జరిగిన సమావేశం అనంతరం మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. బీసీల జనాభాను 5.5% తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని, 42% రిజర్వేషన్ల వాగ్దానాన్ని రేవంత్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని, దీనిపై శాసనసభ, శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ తరఫున మా నిరసనను తెలిపామన్నారు. కులగణన తప్పుల తడకని, చిత్తుకాగితంతో సమానమన్నారు. ఈ సర్వేతో బలహీనవర్గాల గొంతును కాంగ్రెస్ కోసిందని, దీన్ని ఏ బీసీ బిడ్డా ఒప్పుకోదని అన్నారు. మధుసూదనాచారి, తలసాని శ్రీనివాస్ యాదవ్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో తన వాదనను వినిపించిందని, శాస్త్రీయంగా రీ సర్వే చేయాలని, బలహీనవర్గాల బిడ్డలు ఆందోళనలో ఉన్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో, రేషన్ కార్డులలో, ఇండ్ల కేటాయింపుల్లో, ఆరు గ్యారంటీల్లో తమ వాటా తగ్గుతుందేమోనని అట్టడుగు స్థాయిలో ఉన్న ఎంబీసీలు, బీసీ బిడ్డలు భయపడుతున్నారని, ఉల్టా చోర్ కొత్వాల్‌కు దాండే అన్నట్టుగా రేవంత్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నదని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన సమగ్ర సర్వేను అందులోని బీసీ జనాభాను తప్పుపడుతూ ప్రభుత్వం పెద్దలు మాట్లాడుతున్నారన్నారు. బీసీ



డిక్లరేషన్ పేరిట కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున వాగ్దానాలు చేసిందని, 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందన్నారు. బీసీలకు లక్ష కోట్ల బడ్జెట్ పెడతామని బీసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని సిద్ధరామయ్య నోటి వెంట కాంగ్రెస్ పార్టీ చెప్పించిందని, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ప్రోక్యుర్మెంట్లలో 42% బీసీలకే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది.. కానీ సంవత్సరం గడిచిన 15 పైసలు కూడా బీసీ డిక్లరేషన్ కోసం ప్రభుత్వం కేటాయించలేదన్నారు. కొత్తగా బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని ఒక్కో కార్పొరేషన్ 50 కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి 50 పైసలు కూడా ఇవ్వలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను క్షమాపణ అడగాలన్నారు. ఐదున్నర శాతం జనాభా తగ్గించి దాదాపు 22 లక్షల మందిని లేనట్టుగా చిత్రీకరించిన దుర్మార్గాన్ని రేవంత్ రెడ్డి చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన అశాస్త్రీయం, అసంబద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీనే కులగణన సర్వేను చిత్తుకాగితంతో సమానమని కాలబెట్టిందని, రీసర్వే చేయాలని డిమాండ్ చేస్తున్నామని, ఈసారి కులగణలో మేమంతా పాల్గొంటామన్నారు. కోరిన వివరణ వివరాలు ఇస్తామని, రీ సర్వేకు వెంటనే ఆదేశించాలని అన్నారు. 42% రిజర్వేషన్లు ఇస్తామన్న మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని, దీనిపై మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తారని భావించాము. కానీ బిల్లు తేలేదు సొల్లు మాత్రం చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ మాత్రమే 50 శాతానికి పైగానే బీసీలకు పార్టీ పరంగా అసెంబ్లీ పార్లమెంటు స్థానిక ఎన్నికల్లో టికెట్లు ఇచ్చింది అత్యధిక సీట్లు కేటాయించిందని, మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో ఆరు స్థానాల్లో బీసీలకు టికెట్లు ఇచ్చిందన్నారు. శాసనసభ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని, కేవలం 19 సీట్లు మాత్రమే ఇచ్చారు అందులో పాతబస్తీలో ఐదు సీట్లు ఉన్నాయన్నారు. టీఆర్ఎస్ మాత్రం చెప్పకుండానే బలహీనవర్గాలకు 34 సీట్లు ఇచ్చిందని, మాకు ఎవరి సర్టిఫికేట్లు అవసరం లేదన్నారు. బీసీల ఆందోళన, ఆవేదనను మేము అర్థం చేసుకున్నామని, బీసీలకు జరుగుతున్న అన్యాయంపై రేపటి నుంచి నియోజకవర్గాల వారీగా, మండలాల వారీగా, జిల్లా కేంద్రాల వారీగా భావజాలవ్యాప్తిని ప్రారంభిస్తాం. ప్రజలను జాగృతం చేస్తామన్నారు. ఒకవేళ ప్రభుత్వం మొండి వైఖరితోనే ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా వారి గొంతు కోసి స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే ఏం చేయాలన్న దానిపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించామని, కేసీఆర్ కి నివేదించి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని, బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని ఖచ్చితంగా ఎండగడతామన్నారు. మోడీ, రాహుల్ గాంధీ ఇద్దరు కూర్చుని ఛాయ్ తాగేలోపు రాజ్యాంగ సవరణ జరుగుతుందని, ఇందిరాగాంధీ జమానాల్లో ముల్కీ రూల్స్‌ను రద్దు చేస్తూ రాజ్యాంగ సవరణ చేయలేదా? అని ప్రశ్నించారు. బీసీలకు న్యాయం చేయడానికి రాజ్యాంగ సవరణ ఎందుకు చేస్తలేరని అడుగుతున్నామని, రేపటి నుంచి మండలాల వారీగా, గ్రామాల వారీగా ప్రెస్ మీట్లతో, చిన్న చిన్న సమావేశాలతో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ప్రజలను జాగృతం చేస్తామని అయన హెచ్చరించారు.

# సమరయోధుల చరిత్రతో యువత స్ఫూర్తిపొందాలి,

### గూడూరుప్రజలప్రోత్సాహంతోనే ప్రదర్శనలు,ప్రముఖ చరిత్ర పరిశోధకులు సయ్యద్ నసీర్ అహమ్మద్ వెల్లడి.గూడూరులో ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో విజయవంతం.

గూడూరు, ఫిబ్రవరి 9, : భారతదేశ విముక్తి కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెలుసుకుని యువత స్ఫూర్తిపొందాలని ప్రముఖ చరిత్ర పరిశోధకులు సయ్యద్ నసీర్ అహమ్మద్ పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు పట్టణంలోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలదో ఏర్పాటు చేసిన ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. గూడూరు ప్రజల స్ఫూర్తితోనే దేశ వ్యాప్తంగా 56 ప్రదర్శనలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. 2004లో తొలిసారిగా ఎమ్మెల్యే పట్రా ప్రకాశరావు చేతులమీదుగా రఫీ, రవూఫ్ లు ఏర్పాటు చేసిన 20 చిత్ర పటాల ప్రదర్శనతో ప్రారంభమై నేడు 320 మంది స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను సమాజానికి తెలియజేసే స్థాయికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గూడూరు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా రవిరాఘవేంద్ర మాట్లాడుతూ చరిత్ర కారులు అప్పట్లో వారికి అనుకూలంగా



చరిత్రను లిఖించడం వలన ఎంతోమంది దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల విశేషాలు వెలుగులోకి రాలేదన్నారు. నసీర్ అహమ్మద్ వారి చరిత్రను ఆధారాలతో సహా వెలికితీసి చరితార్థులతో సమాజంలోకి తీసుకురావడం గొప్ప కార్యమన్నారు. డీఆర్ డబ్ల్యూ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు మాట్లాడుతూ రెండురోజులపాటు కళాశాలలో ఏర్పాటు చేసిన ఫ్రీడం ఫైటర్స్ ఎక్స్ పో లో నసీర్ అహ్మద్ నుండి చాలా విషయాలను నేర్చుకున్నానన్నారు. 3వేల మంది విద్యార్థులు, ప్రజలకు ఎంతో ఓర్పుతో చరిత్రను వివరించిన నసీర్ అహమ్మద్ సేవలు అద్భుతమన్నారు. ఎంఈఓ రవూఫ్ అహమ్మద్ ప్రముఖ చరిత్రకారులు నశీర్ అహమ్మద్ సేవలను కొనియాడారు. టీడీపీ మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎండీ. అబ్దుల్ రహీం మాట్లాడుతూ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ కాలేషా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తప్పనిసరిగా చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కళాశాల యాజమాన్యం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎఫ్ఎఫ్ఈ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఎస్పీ నాయకులు నాశిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనలు ప్రతి పట్టణంలో, గ్రామాలలో నిర్వహించినప్పుడే ఈ దేశ మూలవాసులు బానిస సంకెళ్ల విముక్తి కోసం చేసిన త్యాగాలు సమాజానికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. యునైటెడ్ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరు విజయ్ కుమార్ స్వాతంత్ర్య సమరయోధులపై ఆవపించిన పాటలు ఆహూతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకట్రామిరెడ్డి, జోగి శివ కుమార్, సురేష్, ఎఫ్ఎఫ్ఈ కమిటీ సభ్యులు అన్వర్ బాష, ఎంఏ. సాలార్, షేక్ జమాలుల్లా, అల్లీ హుస్సేన్, పఠాన్ షంషాద్ ఖాన్, యస్థాని భాయ్, ఇలియాజ్, ఇబ్రహీం, రసూల్, ఫయాజ్, ఎండీ. ఇబ్రహీం, ఉద్దాల మణి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# బిజినెస్

## టెక్నాలజీ అద్భుతం.. ఎగిరే ఓడ: చూశారా?



ఇప్పటికే ఎగిరే కార్లు వచ్చేశాయి. వాటి వరుసలోనే తాజాగా ఎగిరే ఓడలు కూడా వచ్చేశాయి. సముద్రం మీదుగా రవాణా చేయటానికి ఉపయోగించే ఓడలు, ఇప్పుడు గాలిలో ఎగురుతూ ప్రయాణం చేస్తాయి. ది ఫ్లయింగ్ షిప్ కంపెనీ వింగ్‌టిప్స్ రూపొందించిన ఈ ఎగిరే ఓడ సాధారణమైన ఓడల కంటే పదిరెట్లు వేగంగా ప్రయాణిస్తుంది. హోవర్ ఇంజిన్లతో తయారుచేసిన ఈ ఓడ బ్యాటరీలతో పనిచేస్తుంది. ఒకేసారి మొత్తం 22 కిలోల బరువు వరకు సరుకు రవాణా చేయగలదు. ఇక దీనికున్న పది అడుగుల పొడవైన రెక్కల సాయంతో, ఈ నౌక దాదాపు సముద్రంపై నుంచి 80 కిలోమీటర్ల పరిధి మేరకు ఎగురుతుంది. ఇది గంటకు గరిష్ఠంగా 19 నుంచి 27 మైళ్ల (సుమారు 30 కిలోమీటర్ల నుంచి 43 కిలోమీటర్ల) వేగంతో ప్రయాణిస్తుంది. దీనిని ప్రధానంగా సరుకుల రవాణా కోసం రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. త్వరలోనే ఈ ఎగిరే ఓడల్లో మరో రెండు మోడల్స్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం.

## 5జీ కోసం బీఎస్ఎన్ఎల్ ప్లాన్

## జియో, ఎయిర్‌టెల్‌కు పోటీ!?




భారతదేశంలో జియో, ఎయిర్‌టెల్ వంటి టెలికాం ఆపరేటర్లు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. వీటికి గట్టి పోటీ ఇవ్వడానికి, యూజర్లకు మెరుగైన సేవలు అందించడానికి 'భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్' సిద్ధమైంది. దేశంలో నాల్గవ అతిపెద్ద టెలికాం ఆపరేటర్.. 'బీఎస్ఎన్ఎల్' దేశవ్యాప్తంగా మెరుగైన సేవలను అందించడానికి తన నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తోంది. ఈ కంపెనీ ఇప్పటికే 65,000 4జీ సైట్‌లను ఏర్పాటు చేసింది. ఇటీవల కేరళలో కూడా 5,000 కొత్త సైట్‌లను జోడించింది. కంపెనీ దేశం అంతటా మొత్తం ఒక లక్ష 4జి సైట్‌లను చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేస్తోంది. బీఎస్ఎన్ఎల్ ప్రపంచంలోనే అత్యంత సరసమైన 4జి టారిఫ్‌లను అందించడంలో ప్రసిద్ధి చెందింది. అయితే కనెక్టివిటీని మెరుగుపరచడానికి, కంపెనీ వివిధ ప్రాంతాలలో కొత్త సైట్ ఇన్‌స్టాలేషన్‌లను చురుకుగా ప్లాన్ చేస్తోంది. కంపెనీ ఒక లక్ష 4జీ సైట్ లక్ష్యాన్ని పూర్తి చేసిన తర్వాత.. 5జి నెట్‌వర్క్‌ను ప్రారంభించనున్నట్లు సమాచారం. బీఎస్ఎన్ఎల్ తన 4జీ నెట్‌వర్క్‌ను 5జీకి అప్‌గ్రేడ్ చేయడానికి.. 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' సహకరిస్తోంది. కంపెనీ తన ప్రస్తుత 4జీ మౌలిక సదుపాయాలను సాఫ్ట్‌వేర్ అప్డేట్స్ ద్వారా 5జీగా మార్చాలని యోచిస్తోంది. ఎయిర్‌టెల్ మాదిరిగానే కంపెనీ భారతదేశం అంతటా 5జీ నాన్ స్టాండలోన్ టెక్నాలజీని కూడా విడుదల చేయడానికి యోచిస్తోంది.

# నాకు టిక్‌టాక్‌ను కొనాలనే ఆలోచన లేదు

**ప్రపంచ కుభేరుడు ఎలన్ మస్క్**



చైనాకు చెందిన ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌పై పలు దేశాలు ఇప్పటికే నిషేధం విధించాయి. తాజాగా అగ్రరాజ్యం అమెరికాలో కూడా టిక్‌టాక్‌కు నిషేధం ముప్పు పొంచి ఉంది. ఎంతో ఆదరణ పొందిన టిక్‌టాక్‌పై జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా నిషేధం విధించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో నిషేధం ముప్పు నుంచి తప్పించుకునేందుకు టిక్‌టాక్ మాతృసంస్థ బైట్ డ్యాన్స్ ఓ ప్లాన్ వేసినట్టు వార్తలు వస్తున్నాయి. టిక్‌టాక్ అమెరికా కార్యకలపాలను పూర్తిగా ప్రపంచ కుభేరుడు ఎలన్ మస్క్‌కు అమ్మెయ్యాలని బైట్ డ్యాన్స్ నిర్ణయించుకున్నట్టు వార్తలు వస్తున్నాయి టిక్‌టాక్‌ను కొనడం గురించి కొద్ది రోజుల క్రితం ఎలన్ మస్క్ మాట్లాడిన వీడియోను ఓ జర్మనీ వార్తా సంస్థ తాజాగా బయటపెట్టింది. టిక్‌టాక్‌ను కొనే యోచన తనకు లేదని మస్క్ స్పష్టం చేశారు. - నాకు టిక్‌టాక్‌ను కొనాలనే ఆలోచన లేదు. టిక్‌టాక్ కోసం నేను బిడ్డింగ్ వేయలేదు. ఒకవేళ కొన్నా ఏం చేయాలనే ప్రణాళిక మా దగ్గర లేదు. కంపెనీలను కొనడం కంటే.. కొత్తగా నెలకొల్పడమే నాకు ఎక్కువ ఇష్టం- అంటూ మస్క్ పేర్కొన్నారు. అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే టిక్‌టాక్ వినియోగంపై నిషేధాలను అమలు చేస్తున్నాయి. చైనా యాజమాన్యాన్ని వదులుకోకపోతే టిక్‌టాక్ నిషేధాన్ని ఎదుర్కోక తప్పదనే బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఇటీవల ఆమోదం తెలిపింది. సంస్థ జాయింట్ వెంచర్‌లో అమెరికాకు 50 శాతం వాటా ఇస్తే టిక్‌టాక్‌కు ప్రయోజనం చేకూరేలా నిర్ణయం తీసుకుంటామని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. దీంతో ట్రంప్ సన్నిహితుడైన మస్క్‌కే టిక్‌టాక్‌ను అమ్మెయ్యాలని బైట్ డ్యాన్స్ భావిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. 2017లో ప్రారంభమైన టిక్‌టాక్ అనతి కాలంలోనే ప్రపంచ వ్యాప్తంగా పాపులర్ అయిపోయింది. అంతే వేగంగా జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా పలు దేశాల్లో టిక్‌టాక్‌పై నిషేధాలు మొదలయ్యాయి.

# రెండు వేలకుపైగా పెరిగిన గోల్డ్



దేశవ్యాప్తంగా ఆదివారం బంగారం వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. ఈ క్రమంలో నేడు (ఫిబ్రవరి 9, 2025న) ఉదయం 6.23 గంటల నాటికి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం చూస్తే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 86,670గా ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 79,450కు చేరుకుంది. ఈ క్రమంలో గత 8 రోజుల్లో బంగారం ధరలు దాదాపు రెండు వేల రూపాయలకుపైగా పెరిగాయి. ఇదే 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర ఫిబ్రవరి 1న రూ. 84,490గా ఉంది. ఇక వెండి రేట్ల విషయానికి వస్తే గత 8 రోజుల్లో కూడా ఇవి హెచ్చుతగ్గులకు లోనవుతూ ఒకే స్థాయికి వచ్చాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 99,500 ఉండగా, ఫిబ్రవరి 1న కూడా వెండి రేటు ఇదే స్థాయిలో ఉంది. అంతేకాదు పుత్తడి ధరలు భవిష్యత్తులో లక్ష రూపాయలకు చేరుతాయని నిపుణులు చెబుతున్నారు.

**పడిపోయిన వ్యాపారం..**

ఈ క్రమంలో బంగారం ధర క్రమంగా పెరగడం వల్ల గత ఎనిమిది రోజుల్లో తమ వ్యాపారం 25 శాతం పడిపోయిందని పలువురు వ్యాపారులు అన్నారు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో కష్టమర్ల రాక బాగానే ఉంది. కానీ ప్రస్తుతం 22 క్యారెట్ల బంగారు ఆభరణాలకు బదులు, అనేక మంది 18 క్యారెట్ల బంగారు ఆభరణాల వైపు మొగ్గు చూపుతున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రస్తుతం బంగారం ధరల పెరుగుదల ట్రెండ్ కొనసాగుతుందని అన్నారు. దీనికి ప్రధాన కారణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులతోపాటు దేశీయ అంశాలు కూడా కారణాలుగా ఉన్నాయన్నారు.

**14 క్యారెట్ గోల్డ్..**

క్యారెట్ తక్కువగా ఉంటే ఆభరణాలు దృఢంగా ఉంటాయంటున్నారు వ్యాపారులు. అందువల్ల నగల వ్యాపారులు కొత్త, ఆధునిక డిజైన్లతో తక్కువ క్యారెట్ బంగారు ఆభరణాలను తయారుచేస్తున్నారు. 18, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలకు హాల్‌మార్క్ ఉంటుంది. ఇదే క్రమంలో పలు వ్యాపారులు 14 క్యారెట్ల బంగారు ఆభరణాలను కూడా ప్రవేశపెడుతున్నారు. దీని వల్ల కూడా 18 క్యారెట్లు, 14 క్యారెట్ల బంగారు ఆభరణాలపై ప్రజల్లో మక్కువ పెరుగుతోంది.

**బంగారం స్వచ్ఛత తెలుసుకోవడం ఎలా?**

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.

## 'చరిత్ర సృష్టించబోతున్న భారత్': మొదటిసారి రికార్డ్!



భారతదేశంలో విదేశీ మారకద్రవ్య నిల్వలు క్రమంగా తగ్గుతున్నాయి. దీనిపై ఎటువంటి ఆందోళన అవసరం లేదని.. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి 'పియూష్ గోయల్' అన్నారు. ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి, ఇందులో దేశం సరికొత్త చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోందని అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమని వెల్లడించారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో.. భారతదేశ ఎగుమతులు మొదటిసారి రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. గత నాలుగేళ్లుగా ఎగుమతులు పెరుగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది కూడా ఎగుమతులు గణనీయంగా ఉంటాయని గోయల్ అన్నారు. జూన్ 2025తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో ఉల్లి, టమోటా, బంగాళాదుంప ఉత్పత్తులు పెరిగే అవకాశం ఉందని కేంద్రం స్పష్టం చేసింది. మన ఎగుమతులు దేశ చరిత్రలోనే తొలిసారి 800 బిలియన్ డాలర్లను దాటుతుందని పియూష్ గోయల్ రాజ్యసభలో తెలిపారు. విదేశీ మారకద్రవ్య నిల్వలు చాలా నెలలుగా 600 బిలియన్ డాలర్ల వద్దనే స్థిరంగా ఉన్నాయి. ఎగుమతులు మాత్రమే కాకుండా.. దిగుమతుల అవసరం కూడా చాలా ఉంది. అయితే దిగుమతులు అనేవి కొరత, డిమాండ్ వంటి వాటిపై ఆధారపడి ఉంటుంది. ఇందులో పెట్రోలియం ఉత్పత్తులు, బొగ్గు, పప్పుధాన్యాలు, నూనెలు వంటివి ఉన్నాయి. ఎగుమతులు, దిగుమతుల వల్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు పెరుగుతాయని గోయల్ అన్నారు.

# స్పోర్ట్స్

# రోహిట్ అయ్యాడోచ్!

**76 బంతుల్లో శతకం**

**గిల్ హాఫ్ సెంచరీ**

**2-0తో భారత్‌దే సిరీస్**

**రెండో వన్డేలోనూ ఇంగ్లండ్ ఓటమి**

**ఆహా.. ఈ ఆట కోసమే కదా భారత క్రికెట్ అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసింది. ఫామ్‌లో లేడు.. వయసు మీరుతోంది.. జట్టులో అవసరమా? అనే విమర్శలను తిప్పికొడుతూ ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో హిట్‌మ్యాన్ కమ్‌బ్యాక్ అయ్యాడు. బౌలర్లను తుత్తునియలు చేస్తూ ఫ్లిక్, పుల్, కవర్‌డ్రైవ్, లాఫ్టెడ్ ఆఫ్ డ్రైవ్స్, స్వీప్.. ఇలా అన్ని రకాల షాట్లతో ఫ్యాన్స్‌కు విందు భోజనమే అందించాడు. ఆఖరి పది ఇన్నింగ్స్‌లో కనీసం ఒక్కదాంట్లోనైనా 20 పరుగులైనా సాధించని రోహిత్ శర్మ (90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్లతో 119) కటక్‌లో గర్జించాడు. తాను క్రీజులో కుదురుకుంటే ఎంత ప్రమాదకరమో ఎటాకింగ్ గేమ్‌తో ప్రత్యర్థికి రుచి చూపిస్తూ.. 16 నెలల తర్వాత సెంచరీతో మురిపించాడు. రో'హిట్'తో రెండో వన్డేలోనూ ఇంగ్లండ్‌ను భారత్ చిత్తుచేసింది. మరో మ్యాచ్ ఉండగానే మూడు వన్డేల సిరీసను కైవసం చేసుకుంది.**

**కటక్:** రోహిత్ శర్మ శతకంతో ఆదివారం ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో ఘనవిజయం అందుకుంది. తద్వారా 2-0తో మరో మ్యాచ్ ఉండగానే సిరీసను కూడా ఖాతాలో వేసుకుంది. ఆఖరిదైన మూడో వన్డే బుధవారం అహ్మదాబాద్‌లో జరుగుతుంది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌటైంది. జో రూట్ (69), బెన్ డకెట్ (65), లివింగ్‌స్టోన్ (41), కెప్టెన్ జోస్ బట్లర్ (34), బ్రూక్ (31) కలిసికట్టుగా రాణించారు. జడేజాకు 3 వికెట్లు దక్కాయి. భారీ ఛేదనలో భారత్ 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (60), శ్రేయాస్ అయ్యర్ (44), అక్షర్ పటేల్ (41 నాటౌట్) ఆకట్టుకున్నారు. ఒవర్టన్‌కు రెండు వికెట్లు లభించాయి. సెంచరీ హీరో రోహిత్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

**కెప్టెన్ జోరు:** భారీ ఛేదనలో భారత్‌కు అదిరిపోయే ఆరంభం దక్కింది. ఓపెనర్లు రోహిత్, గిల్ ఇంగ్లండ్ బౌలర్లను యథేచ్ఛగా ఆడేసుకున్నారు. పిచ్ నుంచి బౌలర్లకు ఎలాంటి సహకారం అందకపోవడంతో భారత్‌కు అలవోకగా పరుగులు సమకూరాయి. ముఖ్యంగా రోహిత్ రెండో ఓవర్‌లో వరుసగా 4,6తో స్టేడియంలో ఫుల్ జోష్‌ను నింపాడు. ఇక అతను కుదురుకున్నట్టే అని ఫ్యాన్స్ అంతా సంబరపడ్డారు. వారిని ఏ మాత్రం నిరాశకు గురి చేయకుండా రోహిత్ ఆ తర్వాత కవర్‌డ్రైవ్‌తో, ఫ్లిక్ షాట్‌తో సంధించిన సిక్సర్లు మ్యాచ్‌లో హైలైట్‌గా నిలిచాయి. అయితే ఈ దశలో ఏడో ఓవర్‌లో ఓ ఫ్లడ్‌లైట్ మొరాయించడంతో అరగంట పాటు ఆట ఆగిపోయింది. మ్యాచ్ మొదలైన తర్వాత కూడా రోహిత్ జోరు తగ్గలేదు. వరుస బౌండరీలతో 30 బంతుల్లోనే అర్ధసెంచరీ పూర్తి చేశాడు. అటు 15వ ఓవర్‌లో రెండు ఫోర్లతో గిల్ కూడా 45 బంతుల్లో ఈ ఫిఫ్టీ సాధించాడు. కానీ ఒవర్టన్ అతడిని సూపర్ యార్కర్‌తో బౌల్డ్ చేయడంతో తొలి వికెట్‌కు 136 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. మరోవైపు విరాట్ కోహ్లీ (5) నిరాశపరుస్తూ రషీద్ ఓవర్‌లో అవుటయ్యాడు. అటు శతకానికి దగ్గరగా వచ్చిన రోహిత్ మాత్రం దూకుడు కొనసాగించాడు. 26వ ఓవర్‌లో ముందుకు వచ్చి మరీ లాంగాఫలో బాదిన సిక్సర్‌తో రోహిత్ కెరీర్‌లో 32వ శతకాన్ని పూర్తి చేశాడు. ఆ వెంటనే రెండు వరుస ఫోర్లతో 15 రన్స్ సమకూరాయి. అటు శ్రేయాస్ సైతం చెలరేగి ఉడ్ ఓవర్‌లో 4,4,6తో 17 రన్స్ రాబట్టాడు. సెంచరీ తర్వాత కాస్త అలసిపోయినట్టు కనిపించిన రోహిత్ ఓ ఫుల్‌టాస్ బంతికి రషీద్‌కు క్యాచ్ ఇవ్వడంతో మూడో వికెట్‌కు 70 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అప్పటికే పటిష్ట స్థితికి చేరిన భారత్‌కు శ్రేయాస-అక్షర్ జోడీ నాలుగో వికెట్‌కు 38 పరుగులు జోడించింది. చక్కగా కుదురుకున్న శ్రేయాస్ సమన్వయలోపంతో రనౌట్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే కేఎల్ రాహుల్ (10), హార్దిక్ పాండ్యా (10) అవుటయ్యారు. కానీ లక్ష్యం 48 బంతుల్లో 19 పరుగులే ఉండడంతో అక్షర్, జడేజా (11 నాటౌట్) 45వ ఓవర్‌లో విజయ లాంఛనాన్ని పూర్తి చేశారు.

**కలిసికట్టుగా:** టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ బ్యాటర్లు ఈసారి నిలకడ చూపారు. టాప్-6 బ్యాటర్ల సమష్టి రాణింపుతో జట్టు స్కోరు 300 దాటగలిగింది. అయితే ఆరంభంలో చూపిన జోరు మధ్య ఓవర్లలో కాస్త తగ్గింది. ఓపెనర్లు డకెట్, సాల్ట్ (26) తొలి పవర్‌ప్లేలో వేగంగా ఆడడంతో 75 పరుగులు వచ్చాయి. అయితే 11వ ఓవర్‌లో సాల్ట్‌ను స్పిన్నర్ వరుణ్ అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 81 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అటు హాఫ్ సెంచరీతో ఊపు మీదున్న డకెట్‌ను జడేజా తన తొలి ఓవర్‌లోనే అవుట్ చేశాడు. అనంతరం రూట్, బ్రూక్ జోడీ భారత్‌ను విసిగిస్తూ మూడో వికెట్‌కు 66 పరుగులు జోడించింది. బ్రూక్ వెనుదిరిగాక రూట్‌కు బట్లర్ జత కలిశాడు. ఇద్దరూ నిలకడను ప్రదర్శించడంతో 320ం స్కోరు కూడా సాధ్యమేననిపించింది. ఇదే జోరులో రూట్ ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. కానీ 39వ ఓవర్‌లో బట్లర్‌ను హార్దిక్ అవుట్ చేయడంతో నాలుగో వికెట్‌కు 51 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే జడేజా వరుస ఓవర్లలో కీలక రూట్‌తో పాటు ఒవర్టన్ (6)ను వెనక్కి పంపడంతో జట్టు 258 పరుగులకు ఆరు వికెట్లు కోల్పోయింది. అప్పటికి మరో ఐదు ఓవర్లే ఉండడంతో స్కోరు 300 దాటదనిపించింది. అయితే లివింగ్‌స్టోన్, రషీద్ (14) ఆఖరి నాలుగు ఓవర్లలోనే 43 రన్స్ రాబట్టి ఇంగ్లండ్ భారీ స్కోరుకు కారణమయ్యారు.




**ఒక్క ఇన్నింగ్స్‌తో..**

ఎన్ని విమర్శలు..ఎంతటి అవమానం! కెప్టెన్‌గా ఉండీ టెస్ట్ మ్యాచ్ నుంచి తప్పుకోవాల్సిన దుస్థితి. టీ20 కెరీర్ ముగిసింది. ఇక టెస్ట్‌ల నుంచీ రిటైర్ కావడమే ఉత్తమం అన్న సూచనలు. ఇటీవలి కాలంలో ఏ భారత స్టార్ క్రికెటర్‌కూ ఇంతటి గడ్డు పరిస్థితి ఎదురు కాలేదు. కానీ అన్నింటినీ పంటి బిగువున అదిమిపట్టాడు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ. ఎవరెన్ని విధాలుగా మాటల దాడి చేసినా సంయమనం కోల్పోలేదు. ప్రతి విమర్శలు చేయలేదు. తనదైన రోజుకోసం ఎదురుచూశాడు. ఆ అవకాశం ఇంగ్లండ్‌తో రెండో వన్డే రూపంలో లభించింది. అంతే..దెబ్బతిన్న పులిలా గర్జించాడు. తనలోని బ్యాటర్‌ను వెలికి తీశాడు. ఇంగ్లండ్ పేసర్లు, స్పిన్నర్ల భరతం పట్టి పరుగుల సునామీ సృష్టించాడు. తన పని అయిపోలేదని, ఇంకా ఎంతో క్రికెట్ మిగిలి ఉందని నిరూపించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచే ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో కదం తొక్కి 'హిట్‌మ్యాన్'ను మరోసారి ఆవిష్కరించాడు. మ్యాచ్‌లో రోహిత్ సంధించిన ఫోర్లు, సిక్సర్ల గురించి ఎంత వర్ణించినా తక్కువే. పేసర్ అట్కిన్సన్ వేసిన భారత ఇన్నింగ్స్ రెండో ఓవర్లో..క్రీజు బయటకు వచ్చి కొట్టిన బౌండరీతోపాటు తదుపరి బంతిని ఎలాంటి ప్రయాస లేకుండా ఫ్లిక్ షాట్‌తో సిక్సర్‌గా మలుస్తూ తన 'తుఫాన్'కు శ్రీకారం చుట్టిన రోహిత్ కిక్కిరిసిన బారాబతి స్టేడియాన్ని హోరెత్తించాడు. రషీద్ బౌలింగ్‌లో కట్ షాట్‌తో హాఫ్ సెంచరీ సాధించిన రోహిత్..అదే రషీద్ బంతిని లాంగాఫలో అద్భుత సిక్సర్‌గా కొట్టి తనదైన శైలిలో సెంచరీ పూరించాడు. దాంతో ఫ్యాన్స్ హర్షధ్వానాలతో స్టేడియం దద్దరిల్లింది. ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఈ ఇన్నింగ్స్‌తో ఎనలేని ఆత్మవిశ్వాసాన్ని ప్రోది చేసుకున్న రోహిత్..ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపడంతోపాటు విమర్శకుల నోళ్లు మూయించాడు.

**స్కోరుబోర్డు**

**ఇంగ్లండ్:** సాల్ట్ (సి) జడేజా (బి) వరుణ్ 26బీ డకెట్ (సి) హార్దిక్ (బి) జడేజా 65బీ రూట్ (సి) విరాట్ (బి) జడేజా 69బీ బ్రూక్ (సి) గిల్ (బి) రాణా 31బీ బట్లర్ (సి) గిల్ (బి) హార్దిక్ 34బీ లివింగ్‌స్టోన్ (రనౌట్) 41బీ ఒవర్టన్ (సి) గిల్ (బి) జడేజా 6బీ అట్కిన్సన్ (సి) కోహ్లీ (బి) షమి 3బీ రషీద్ (రనౌట్) 14బీ ఉడ్ (రనౌట్) 0బీ సకీబ్ (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు: 15బీ మొత్తం: 49.5 ఓవర్లలో 304 ఆలౌట్.

**భారత్:** రోహిత్ (సి) రషీద్ (బి) లివింగ్‌స్టోన్ 119బీ గిల్ (బి) ఒవర్టన్ 60బీ విరాట్ (సి) సాల్ట్ (బి) రషీద్ 5బీ శ్రేయాస్ (రనౌట్) 44బీ అక్షర్ (నాటౌట్) 41బీ రాహుల్ (సి) సాల్ట్ (బి) ఒవర్టన్ 10బీ హార్దిక్ (సి) ఒవర్టన్ (బి) అట్కిన్సన్ 10బీ జడేజా (నాటౌట్) 11బీ ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 44.3 ఓవర్లలో 308/6.